నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 5, జనవరి 2024 16 పేజీలు



## ప్రజాపాలనలో ధరఖాస్తుల పరిశీలన

- చదువును ఇష్టంతో చదవాలి
- మెరుగైన వైద్య సేవలందించాలి
- కలెక్టర్ వెంకట్రావ్



2లో...




# గ్యారెంటీల అమలుకు కమిటీలు

- అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు
- జాప్యం కానున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ
- మెజార్టీ లోక్‌సభ సీట్ల గెలుపుకై దృష్టి
- రేపటితో ముగియనున్న ప్రజాపాలన

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పేర్కొన్న ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. క్షేత్ర స్థాయిలో అర్హులందరికీ పథకాలు చేరాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ క్రమంలో పక్కా ప్రణాళికతో పథకాల అమలుకు కృషి చేస్తుంది. ప్రతిపక్ష పార్టీల నుండి, ప్రజల నుండి ఎలాంటి వ్యతిరేకత, విమర్శలకు తావివ్వకుండా ఉండేందుకు గ్రామస్థాయి నుండి గ్యారెంటీల అమలుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఇప్పటికే పలు ప్రతిపక్ష పార్టీలు ఆరు గ్యారెంటీల అమలు జరగడం సాధ్యం కాదని, ధరఖాస్తు ఫారాల్లో బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలు పేర్కొన లేదని పలువురు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి అందరి నోళ్లు మూపించేలా కసరత్తు చేస్తుంది. 2వ పేజీలో...

## దేవతల పేరుతో మద్యం వ్యాపారుల అక్రమదందా

- కల్తీ మద్యం సేవించి అనారోగ్యానికి గురువుతున్న మందుబాబులు
- విచ్చలవిడిగా ఏర్పాటైన బెల్ట్‌షాపులు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు





రామన్నపేట, జనవరి4 ప్రభాతవార్త : మండలంలో వైన్స్ షాపులవారి అక్రమదందా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. అసలే మహిళామణులు చీదరించుకునే మద్యం మహమ్మారిని ఏకంగా వైన్స్ దుఖాణాలకు దేవతల పేరు పెట్టడంతో వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో నాలుగు వైన్స్ షాపులు ఉండగా బట్టెమైసమ్మ తల్లి దీవెనలతో... అంటూ కాప్షన్ పెట్టి ఎస్సార్ వైన్స్ ఒకటి, మరోకటి లక్ష్మీవెంకటేశ్వర వైన్స్ అని, రామలింగేశ్వర వైన్స్ అంటూ మద్యం దుఖానాలను నడిపిస్తున్నారు. మరో వ్యాపారి ఇంకో అడుగు మందుకేస్తూ కాకా వైన్స్ పేరుతో ఏకంగా లక్ష్మీనర్సింహుని ఆర్చ్ వద్దనే ఏర్పాటు చేశాడు. 2వ పేజీలో...

## మండుతున్న నిత్యావసర ధరలు



- సామాన్యుడిపై పెనుభారం
- పదిహేను రోజుల్లో భారీగా హైక్
- దిగుబడి పడిపోవడమే కారణం
- బ్లాక్ చేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని అధికారులు

నల్గొండ, ప్రభాతవార్త, : ఏం కొనేటట్లు లేదు.. ఏం తినిటట్లు లేదని మధ్య తరగతి కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, కారం, పసుపు, ఉప్పు, పుప్పు ఇలా ఏది చూసిన ధరలు హైక్ అయ్యారు. గత ఏడాది నాలుగు సార్లు నిత్యావసరల వస్తువుల ధరలు పెరిగినా ఇంత పెద్ద మొత్తంలో ఎన్నడూ పెరగలేదని వ్యాపారులు, వినియోగదారులు వాపోతున్నారు. 2వ పేజీలో...

# గ్యారెంటీల అమలుకు కమిటీలు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు గ్రామ స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. హైద్రాబాద్‌లో జరిగిన టిపిసిసి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కాంగ్రెస్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ గ్యారెంటీల అమలుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికి, వార్డుకు ఐదుగురితో కమిటీని ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. ఆరు పథకాలు అర్హులందరికీ అందించేలా కమిటీ సభ్యులు కృషి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే ప్రజాపాలన గ్రామసభల్లో కుప్పలు తెప్పలుగా ధరఖాస్తులు వచ్చిన సంగతి తెలిసి ందే. డిసెంబర్ 28న ప్రారంభమైన గ్రామసభలు జనవరి 6తో ముగియనున్నాయి. పలుచోట్ల గ్రామసభలు ముగిశాయి. ఏ మండలంలో చూసినా 10 వేలకు పైచిలుకు ధరఖాస్తులు వచ్చాయి. అధికారులు ధరఖాస్తులను ఆన్‌లైన్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 17 నాటికి ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు, టీమ సభ్యులు ధరఖాస్తుల వివరాలను నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 17 తరువాత గ్రామాల్లో విచారణ చేపట్టి అనంతరం లబ్దిదారుల ఎంపిక చేయనున్నారు. అధికారులంతా డేటా ఎంట్రీ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. ఈలోపు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఆరు గ్యారెంటీల అమలుకు ఎన్నిక చేయనున్నారు. వరుస ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు చేరవేసే పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలోనే ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పథకాలు ప్రజలందరికీ అందితే జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. మెజార్టీ స్థానాల్లో కా ంగ్రెస్ జెండాను ఎగురవేసే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకత్వం ముందుకు వెళ్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో త్వరలో సన్నాహక సమావేశాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 8 నుండి 12 వరకు అన్ని లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయాత్తం చేయనున్నారు. కొత్తగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా దీపాదాస్ మున్షీని నియమించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ నాయకత్వం వివిధ అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చిన విధంగానే పార్టీ శ్రేణులంతా ఐక్యతతో పనిచేసి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అధిక్యతను నిలిపేందుకు అంతా కంకణబద్దులు కావాలని నాయకత్వం పిలుపునిచ్చింది. దీంతో ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. టిక్కెట్లు ఆశించే అభ్యర్థులు ఇప్పటి నుండే ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలను గెలిపించుకునే భాధ్యత రాష్ట్ర మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై ఉంది. టిక్కెట్ల ఖరారు విషయంలో కూడా వారి అభిప్రాయానికే అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. టిక్కెట్లు ఆశించే ఆశావహులు పైరవీలు ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పదవుల భర్తీ కొంత కాలం వాయిదా వేస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల ముందు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తే సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉండడంతో ఆ తరువాతే పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి, మొదటి నుండి పార్టీని అంటిపెట్టుకుని ఉన్న వారికి పదవులను కట్టబెట్టేందుకు ముఖ్యమంత్రి నిర్ణయించారు. నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారు మరికొంత కాలం వేచిచూడాల్సిందే. కష్టపడ్డ వారికి సముచిత స్థానం కల్పించే దిశగా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకుంటుంది. ఏది ఏమైనప్పటికీ ముందుగా ఆరు గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేసి లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకుని ఆ తరువాతనే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తుంది.

## తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జికి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ కార్యదర్శి

ఆలేరు ప్రభాతవార్త: ఆలేరు పట్టణ కేంద్రం కొల్లూరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం రోజున ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీప దాస్ మున్సినికి పుష్పగుచ్చాముతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## మండుతున్న నిత్యావసర ధరలు

మొదటి పేజీ తరువాయి

గత నెలలో రూ.130 కిలో ఉన్న కంది పుప్పు ఇప్పుడు రూ.170 వరకు చేరుకున్నాయి. చింతపండు అయితే రూ.70 నుంచి రూ. 120కి అమాంతం పెరిగింది. ఎల్లిగడ్డ అయితే ఏకంగా రూ.200 నుంచి రూ.340కి పెరిగింది. జిలకర్ర కిలో ధర చూస్తే ఏడాదిలో రూ.200 నుంచి రూ. 550కి పెరిగింది. ఇలా కారం పొడి, ఎండు మిర్చి, నువ్వులు. శనగలు, పల్లీలు, పామాయిల్ తదితర ప్రతీ నిత్యావసర ధరలన్నీ ఆకాశన్నంటుతున్నాయి.

### ఏ పూటకు ఆపూట..

సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు ధరలు శరాఘాతంగా మారాయి. గత నెలకు ఈ నెలకు 50 శాతం అదనపు ఖర్చులు మీదనపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కూరగాయాలు, చికెన్, మటన్, కొడి గుడ్డు ధరలు కూడా మండిపోతున్నాయి. ఇంత ధరలు పెట్టి ఏమీ కొనలేమని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. పేద కుటుంబాలైతే ఏ పూటకు ఆపూట అన్నట్లుగా కాలం గడుపుతున్నారు.

### బ్లాక్ చేస్తున్న వ్యాపారులు..

ఉత్పత్తులు పడిపోవడంతోనే ధరలు విపరీతంగా పెరిగియని వ్యాపారులు తెలుపుతున్నారు. దీనిని ఆసరగా చేసుకుని కొందరు వ్యాపారులు బ్లాక్ చేసి ధరలు పెంచుతున్నారని సామాన్యులు ఆరోపిస్తున్నారు. నానాటికి పెరుగుతున్న ధరలను నియంత్రించాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు. పౌరసరఫరాలు అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ధరల నియంత్రణ అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

శాసనసభ్యులు మందుల సామేల్

నూతన్‌కల్, జనవరి 4,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద వాడికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభకు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అతి త్వరగా నెరవేర్చడానికే ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందబోతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తు ఫారంలను లబ్ధిదారులు సరైన విధానంలో పూర్తిచేసి జిరాక్స్ ప్రతులను జతపరిచి అధికారులకు అందజేసి రసీదును తప్పక పొందవలెనని సూచించారు. అనంతరం అధికారులు ప్రజాపాలన కార్యక్రమ విధివిధానాలను ప్రజలకు చదివి వినిపించారు. తదుపరి దరఖాస్తుల స్వీకరణము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి స్థానిక ఎంపీటీసీటు



పన్నాల రమా మల్లారెడ్డి, డిఆర్‌డిఏ పిడి కిరణ్‌కుమార్, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, తహాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఇందిరా, ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిల్‌కాలనీ పోస్ట్ ఆఫీస్ వద్ద బాధితుల ఆందోళన



నాగార్జునసాగర్, జనవరి 04, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ పోస్ట్‌ఆఫీస్‌లో సబ్ పోస్ట్‌మాస్టర్‌గా విదులు నిర్వహిస్తున్న రామకృష్ణ ఘరానా మోసానికి పాల్పడ్డారని బాధితులు హిల్ కాలనీ హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గత 20రోజులు నుండి బాధితులకు సరైన సమాధానం తెలుపకపోవడంతో గురువారం హిల్‌కాలనీ పోస్ట్ ఆఫీస్ వద్ద బాధితులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమకు తెలియకుండా తమ ఖాతాలలో సుమారు కోటిన్నర నగదు మాయం చేసిన రామకృష్ణపై తగు చర్యలు తీసుకోవాలి. తక్షణమే తమ ఖాతాల్లో నగదు జమ చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన హిల్‌కాలనీ పోస్ట్ ఆపీసర్లు నల్లగొండ పోస్ట్ ఆఫీస్ మేనేజర్‌కుఫోన్ ద్వారా వివరాలు తెలియపరచురు దీంతో బాధితులను ఆవేదన వ్యక్తం చెయొద్దనిఅన్నారు. మీ సమస్యలను పరిష్కరిస్తామని తక్షణమే నల్లగొండ పోస్టాఫీస్ వద్ద ఫిర్యాదు చేయాలని వివరణ ఇవ్వడంతో అక్కడనుండి వెనిదిరిగిన బాదితులు. ఈకార్యక్రమంలో బాధితులు, ధనలక్ష్మి, విజయలక్ష్మి, బొట్టు, హనుమంత్, చిన్న మల్లికార్జున్, పిఆర్‌కె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## దేవతల పేరుతో మద్యం వ్యాపారుల అక్రమదందా

మొదటి పేజీ తరువాయి

ఈ దారి వెంట భక్తులు అతి పవిత్రంగా కొలిచే వలిగొండ మండల వేములకొండ లక్ష్మీనర్సింహుని కొండకు వెళ్ళాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ వైన్స్ ఏర్పాటు కావడంతో ఆ దేవదేవున్ని దర్శించుకోవాలంటే భక్తులు ఈ వైన్స్‌ను దర్శించుకోవాల్సి వస్తుందని ఆ దారిన రాకపోకలు సాగిస్తున్న భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి–చిట్యాలకు వెళ్ళే ప్రదాన రహదారి వెంట రోడ్డుకు ఇరువైపులా వైన్స్‌లు ఉండటంతో ఈ దారిన వెళ్ళే ప్రయాణికులకు, అసలే ఇటీవల నూతన రోడ్డు పనులు చేస్తుండగా ఈ వైన్స్‌లతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పలువురు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ప్రైవేటు డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థినీ, విద్యార్థులు వెళ్ళాల్సి ఉంటుంది ఈ వైన్స్‌ల వద్ద ఉన్న సిట్టింగ్‌లో మద్యం సేవించిన మందుబాబులతో ముఖ్యంగా విద్యార్ధినులకు రక్షణ లేకుండా పోతుందని వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతే కాకుండా ఇక్కడి వ్యాపారులు ధర ఎక్కువ ఉన్న మద్యం బాటిళ్ళనుండి మద్యాన్ని తీసి అందులో ఎక్కువ శాతం ధర తక్కువ కలిగిన ఛీప్‌లిక్కర్ నింపి అక్రమదందా కొనసాగిస్తున్నారని ఈ ప్రక్రియ జరిపించడానికి కొంత మొత్తాన్ని చెల్లిస్తూ ఎక్స్‌పర్ట్‌లను కూడా నియమించుకున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఇక మండల వ్యాప్తంగా అన్ని గ్రామల్లో బెల్ట్‌షాపుల నిర్వహణకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఒక్కో గ్రామంలో పది నుండి పదిహేను వరకు బెల్ట్‌షాపులుండగా మండల కేంద్రంలో లెక్కలేని విధంగా ఉన్నాయి. ఈ బెల్ట్‌షాపుల వారికి వైన్స్‌లలో పదివేల రూపాయల మద్యాన్ని కొనుగోలు చేస్తే వారికి మూడొందల రూపాయల వరకు బహుమతిగా చెల్లిస్తూ మద్యం క్రయవిక్రయాలు పెరిగే విధంగా వైన్స్ వ్యాపారులు ఆఫర్లను కూడా ఇవ్వడం నివ్వెరపోయే విషయమే. ఇంత తతంగం జరుగుతున్నా సంబందిత ఎక్సైజ్‌శాఖ అధికారులు కనీసం చర్యలు చేపట్టకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బెల్ట్‌షాపుల నిర్వహణపై కొరఢా ఝులిపించనున్నట్లు ప్రకటించినా ఇక్కడి అధికారులు కిమ్మనకుండా ఉన్నారని ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పలువురు స్దానికులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజల వద్దకు పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

## : మున్సిపల్ చైర్మన్ రాజు

**చౌటుప్పల్, జనవరి 3 ప్రభాతవార్త**

కెతెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా గురు వారం స్థానిక 14,16 వార్డుల్లో ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీ పథకాలపై గ్రామ సభల్లో ఆర్డిఓ జగన్నాధరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగు తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిల నాయకత్వం లో చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు ఆఫీసర్ పద్మజారాణి, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ్య, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్,



గోపగోని లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, ఆవుల ఏసుదాసు, కానుగుల వెంకటయ్య, బడుగు అంజయ్య, ఎండి.ఖలీల్, హరీష్, రియాస్, రాకేష్‌రెడ్డి, రాఘవేంద్ర, చిలివేరు కృష్ణ తదితరులున్నారు.

## గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త**


స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాల్లో భాగంగా జిల్లా యువజన సంఘాలు ఆద్వర్యంలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహ కారంతో తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డి రూపొందించిన గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్లను గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ నెల 12 నుంచి మూడు రోజుల పాటు స్థానిక సిఎస్ఎన్ఆర్ జూనియర్ కళాశాలలో నిర్వహించే జిల్లా స్థాయి గ్రామీణ క్రీడలు, సంక్రాంతి సంబరాలకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చింతల లక్ష్మీనారాయణ,



సోమారం శంకర్, కడెం సాయిలు, జాన మల్లేశం, మద్దూరి జంగయ్య, బత్తుల భానుచందర్ తదితరులున్నారు.

## వెంకిర్యాల గ్రామంలో ప్రజా పాలన

**బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గురువారం ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్దిదారుల నుంచి ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో చెరుకు అచ్చయ్యగౌడ్, ఎంపిటిసి గండు వసంత బసవయ్య, పంచాయతీ కార్యదర్శి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశం, ఉప్పల మల్లేశం, నాశబోయిన అనిల్‌కుమార్, పాల భాస్కర్, గాయపాక తదితరులున్నారు.

## ఘనంగా సైన్స్‌ఫెయిర్ వేడుకలు

**బీబీనగర్, జనవరి 4 ప్రభాతవార్త**



వలిగొండం (బీబీనగర్) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురూ వరం జన్య ఫౌండేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జన్య సైంటిఫిక్ రంగోళి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహాయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులరాలు కల్పన మాట్లాడుతూ జన్య ల్యాబ్ ఇన్ ఎ బాక్స్ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ బ్రిస్టల్ ఆద్వర్యంలో సమకూర్చిన బోధనా, అభ్యాసన పరికాల ద్వారా తరగతి గదిలో కృత్యముల ద్వారా నేర్చుకున్నటువంటి సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, జన్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

### ...సర్పంచ్ వెంకటయ్య

**చండూరు,4జనవరి,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పల్లె వెంకటయ్య అన్నారు. గురువారం బంగారిగడ్డ గ్రామ సభలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ ధరఖాస్తుల ద్వారా తమకు కావాల్సిన పథకాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యాకూబ్ నాయక్, ఎంపిటిసి పల్లె వెంకన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శి కోటి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులను కలిసిన పివి శ్యాంసుందర్‌రావు

**చండూరు,4జనవరి,ప్రభాతవార్త:**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండల పరిధిలో ఉన్న బిజెపి నాయకులను గురువారం గత పార్లమెంటు అభ్యర్థి పివి శ్యాంసుందర్‌రావు మండల నాయకులని కలిశారు. రానున్న ఎన్నికలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కోమటి వీరేశం, సూరేపల్లి శివాజి, జిల్లా నాయకులు బొమ్మరగోని రాజు, ప్రధాన కార్యదర్శులు ముదిగొండ ఆంజనేయులు, పందుల సత్యం,తడకమల్ల శ్రీధర్, మండల కార్యదర్శి పడసబోయిన శ్రీను,సోషల్ మీడియా ఇంచార్జ కారింగు సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**పెద్దవూర, జనవరి 4 ప్రభాతవార్త:**



పెద్దవూర మండలంలోని మల్లేవానికుంట తండా, పూల్యాతండాలకు చెందిన రమావత్ గుణ్య, రమావత్ కేశవులు, రమావత్ నాగరాజు, ముడావత్ బుజ్జి, ప్రభాకర్, రమావత్ పాండు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించడంతో వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరమా ర్శించి వారి కుటుంబాలకి ఆర్థిక సహాయంను గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అందజేశారు. వారి వెంట పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, కిలారి మురళీయాదవ్, సల్ల హనుమంత్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్తీ శ్రీను, గుంటూరు రాములు, వెంకట్‌నాయక్, లాలునాయక్, లక్ష్మణ్‌నాయక్, బాబునాయక్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ

### -ఆరవ రోజు 2954 ధరఖాస్తులు

### -ఎమ్మార్వో శంషుద్దీన్


**చింతపల్లి, ప్రభాతవార్త :**



చింతపల్లి మండలంలో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల ధరఖాస్తుల కార్యక్రమం గురువారం నాటికి 6వ రోజుకు చేరింది. చింతపల్లి మండలంలోని చింతపల్లి, నసర్లపల్లి, ఉప్పరపల్లి, కుర్మపల్లి, గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారుల నుండి 2954 ధరఖాస్తులను స్వీకరించినట్లు ఎమ్మార్వో శంషుద్దీన్ తెలిపారు. గ్రామాల వారీగా చింతపల్లి 1321,నసర్లపల్లి 706, ఉప్పరపల్లి 169, కురంపల్లి 758, ధరఖాస్తులను ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, ఎంపీపీ కొండూరి భవాని, పవన్‌కుమార్, ఎంపీడీవో రాజు, పలుశాఖల ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు నాయకులు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా సుఖేందర్‌రెడ్డి

**చింతపల్లి, ప్రభాతవార్త :**



చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రంలోని జయ ఫంక్షన్‌హాల్‌లో గురువారం జిట్టే శిరీష అబ్బయ్యల వివాహ వేడుకలకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. వారి వెంట జడ్పీటీసీ కంకణాల ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వింజమూరు రవి, జిట్టే రవి, బాధపెల్లి నిరంజన్‌గౌడ్, పులి రాజుగౌడ్, నట్వ గిరిధర్, గడ్డం శేఖర్, మాస భాస్కర్, జిట్ట జగదీష్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కోదాడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త



అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. గురువారం కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగా పురం అంగన్‌వాడీ కేంద్రం -3ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నమోదు రిజిస్టర్‌ను, పౌష్టికాహారం పంపిణీని పరిశీలించారు. పౌష్టకాహారం పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరిగినా శాఖా పరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట అంగన్ వాడీ టీచర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి నిరంతరం పాటుపడాలి

కోదాడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త




ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి, లక్ష్యాల సాధనకు నిరంతరం పాటు పడాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం పరిధిలో గల ప్రాథమిక పాఠశాలల పరిధిలో గల ఉపాధ్యాయులకు వృత ్యంతర శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ ద్వారా భోదించే నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిమెట్టు లాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు శిక్షణ పొందిన అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా భోదించాలన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు భాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడమే ప్రభుత్వ ధ్యేయం

మునగాల, జనవరి 4 ప్రభాతవార్త

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల గ్రామసభలో వారు ముఖ్య అతి థులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీ అమలులో భాగంగా అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులను గ్రామసభల ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత ్వ సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపిడివో విజయలక్ష్మి, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పంచాయితీ కార్యదర్శి శ్వేత, ఎంపిటిసిలు కాసర్ల కల్పన, ఉప్పుల రజిత, వివిధ శాఖల అధికారులు, కౌంటర్ ఇంచార్జిలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాపాలనలో 14108 ధరఖాస్తులు

మునగాల, జనవరి 4 ప్రభాతవార్త

ఈ నెల 28వ తేదీ నుండి మండలంలోని 22 గ్రామపంచాయితీల్లో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల వా ్యప్తంగా ప్రజల నుండి 14108 ధరఖాస్తులు అందినట్లు ఎంపిడివో విజయలక్ష్మి గురువారం తెలిపారు. ప్రజాపాలనకు సంబంధించి 14108 ధరఖాస్తులతో పాటు 2482 ఇతర ధరఖాస్తులు అందినట్లు ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా 14901 గృహాలలో 14108 ధరఖాస్తులతో 94.68 శాతం ధరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ నెల 6వ తేదీ వరకు అర్హత గల ప్రజలు ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో తమ ధరఖాస్తులను గ్రామ పంచాయితీ కార్యదర్శులకు అందజేయవచ్చని తెలిపారు.

## వయోవృద్ధులను గౌరవించాలి

కోదాడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త



నేటి సమాజంలో పిల్లలు కన్న తల్లిదండ్రులను మరిచిపోవడం భాదాకరమని సీనియర్ సిటిజన్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రావెళ్ల సీతా రామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంపై నిర్మించిన సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి సమాజంలో వయో వృద్ధులను గౌరవించాల్సి న భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నవమాసాలు కష్టపడి కని పెంచిన పిల్లలు వృద్ధాప్యంలో తమను చూసుకోవడం లేదంటూ ఎంతో మంది తల్లిదండ్రులు కన్నీటి పర్యంతరం అవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ప్రభుత్వా లు కూడా వయోవృద్ధుల చట్టాల పట్ల అలసత్వం వహిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి సహకరించిన దాతలను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘం సంఘం కోదాడ అధ్యక్షుడు గడ్డం నరసయ్య, స్థానిక కౌన్సి లర్ కొల్లా ప్రసన్న లక్ష్మి కోటిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొల్లు రాంబాబు, సుదర్శన్‌రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, ఎం. వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, హమీద్‌ఖాన్, చిగురుపాటి వరప్రసాద్, రఘువరప్రసాద్, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ల అందజేత

కోదాడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హెచ్‌పిసిఎల్ పైప్‌లైన్ సంస్థ ఆక్సి జన్ కాన్స ట్రేటర్ల అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ధర్మతేజ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాన్స ట్రేటర్ల అందజేసిన హిందూస్థాన్ పెట్రోలియం సంస్థ డిజిఎం అంకయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ ఆఫీసర్ గౌతమ్‌రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, జనవరి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. ఖమ్మం జిల్లా సాత్రాయి గ్రామానికి చెందిన సీర్ణం సందీప్‌రెడ్డి, ప్రియాంకరెడ్డి దంపతులు రూ. 25 వేలు గురువారం విరాళంగా అందజేసినట్లు సాయి సేవాసమితి ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. వారిని ఈ సందర్భంగా అభినందించారు. భోజనశాల నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త

స్థానిక 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గుడిబండ గ్రామంలో నేడు మదా ్యహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల గుడిబండ గ్రామంలో విద్యుత్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నడిగూడెం, జనవరి 4 ప్రభాతవార్త



టిపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రాంతంలో సంఘ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ సంఘ నాయకులు ఎండి జానిమియా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని, డిఎ బకాయిలు చెల్లించాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి మౌలానా, రామినేని సతీష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## బడి బయట పిల్లల గుర్తింపు

నడిగూడెం, జనవరి 4 ప్రభాతవార్త



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో గురువారం ఉపాధ్యాయులు బడి బయట పిల్లల గుర్తింపు సర్వేను నిర్వహించారు. 6-14 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులు బడి బయట ఉండకుండా పాఠశాలల్లో చేర్పించేం దుకు చర్యలు తీసుకున్నారు. పలువురు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా తల్లి దండ్రులను ఒప్పించారు. ఈ సందర్భంగా సిఆర్‌పి నందిగామ రామా రావు మాట్లాడుతూ పిల్లలు పనులకు వెళ్లకుండా పాఠశాలల్లో చేరి భవిష్యత్‌ను చక్కదిద్దుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను పాఠ శాలలకు పంపేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గురవయ్య, నాగరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారం అపహరణ

డిండి, జనవరి 4,ప్రభాతవార్త

మహిళ మెడలో బంగారం అపహరణకు గురైన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ దేరంగుల సైదులు అందించిన వివరాల ప్రకారం డిండి మండలంలోని శ్యామలబావితండాకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త కాట్రావత్ భారతి తన భర్త నాను కలిసి హైద్రాబాద్ వెళ్లేందుకు డిండి బస్టాండ్‌కు వచ్చారు. బస్సు ఎక్కేక్రమంలో ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి భారతి మెడలో ఉన్న 1.5తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించుకుపోయారు. ఈమేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చౌటుప్పల్‌కు చేరిన నోముల శేషు పాదయాత్ర

**చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త**



ఆరవై ఏళ్ల నుంచి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ కుటుంబ పాలన అంతమై ప్రజా పాలన వచ్చిన సందర్భంగా ఓయు ఆర్ట్స్ కళాశాల నుంచి చెరువుగట్టు ఆలయం వరకు నోముల శేషు యాదవ్ చేపట్టిన పాదయాత్ర గురువారం చౌటుప్పల్‌కు చేరుకున్న సందర్బంగా రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కొద్ది సేపు పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజవకర్గ యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు పెద్దగోని రమేష్‌గౌడ్, వలిగొండ నర్సింహా, శ్యామ్‌సుందర్, నంసింహా, తండా ఉపేందర్, సందీప్, సతీష్, ఊదరి యాదయ్య, శ్రీనివాస్, రవి, పోతగాని శివ, డాకోజు అజయ్ తదితరులున్నారు.

## హెచ్‌ఆర్‌సి రైట్ టూ ఇన్ఫర్మేషన్ ట్రస్టు ఎన్జీఓ సంస్థ రూ.10ల భోజన కేంద్రం ప్రారంభం


**చౌటుప్పల్, జనవరి 4 (ప్రభాతవార్త**



చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో హెచ్‌ఆర్‌సి రైట్ టూ ఇన్ఫర్మేషన్ ట్రస్టు ఎన్జీఓ సంస్థ ఏర్పాటు చేసిన రూ.10ల భోజన కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సదంర్భంగా ఆయన మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటున్న ట్రస్టు నిర్వాహకులు బొల్లోజు శ్యామ్‌కుమార్‌ను అభినందించారు. చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, మలిగె మల్లేశం, బసవయ్య, చెరుకు లింగస్వామి, ఎరుకల సాయికుమార్, కరీం, పూస్కూరి జంగయ్య తదితరులున్నారు.చీ

## ఘనంగా కామ్రేడ్ పెద్దగాని రాములన్న వర్ధంతి

**చండూరు/గట్టుప్పల్,4జనవరి,(ప్రభాతవార్త:**



గీత కార్మిక సంఘం నాయకుడు, సిపిఎం పార్టీ సీనియర్ పార్టీ సభ్యులు కామ్రేడ్ పెద్దగాని రాములన్న 5వ వర్థంతి కార్యక్రమం గట్టుపపల టౌన్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం హాజరై మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం గీత కార్మికుల సమస్యల ప్రజా పోరాటాలలో ,గట్టుప్పల మండల సాధన ఉధ్యమంలో,అనేక ప్రజా పోరాటాలలో ముందుండేవారని కొనియాడారు.రాములన్న లేని లోటు సిపిఎం పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్, మండల కమిట సభ్యులు కర్నాటి సుధాకర్, సింగిల్‌విండో డైరెక్టర్ అచ్చిని శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి ఖమ్మం రాములు,నాయకులు కర్నాటి తుకారం, కక్కునూరు నగేష్, పసుపుల చెన్నయ్య, దుబ్బాక శంకరయ్య, వల్లూరి శ్రీశైలం,బొబ్బలి చంద్రయ్య, కిన్నెర భిక్షమయనయ, దుబ్బాక రాములు,కర్నాటి యాదయ్య, కురుమతి అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 4 (ప్రభాతవార్త**

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ఎస్‌కె.నజీర్ వాళ్ల అక్క ఫరీద్ ఉన్నిసా బేగం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆమె కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి పమార్శించి సమకూర్చిన రూ.5 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, చెరుకుపల్లి భాస్కర్, రాచకొండ రమేష్‌బాబు, ఎండి.ముస్తాఫా ఖాన్, ఎండి.నయీం షరీఫ్, చిలుకూరి శ్రీను, ఏపూరి గోపాల్, ఉప్పల వెంకటేశం, ఉప్పల నాగరాజు, పెద్దగోని రాజు తదితరులున్నారు.

## రొటేషన్ పద్దతిలో రిజర్వేషన్‌లు ప్రకటించాలి

**త్రిపురారం,4జనవరి,(ప్రభాతవార్త:**



నూతన పంచాయతీరాజ్ చట్టం (2018)కి సవరణలు చేపట్టి రొటేషన్ పద్దతిలో రిజర్వేన్లు కేటాయించాలని సామాజిక కార్యకర్త ఇరిగి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలోని పెద్ద దేవులపల్లి గ్రామస్తులు నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు జనాభా ప్రాతిపదికన అధిక జనాభా గల పెద్ద దేవులపల్లి గ్రామ పంచాయతీకి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించలేదన్నారు. ఆయన వెంట కోటేష్ , తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**త్రిపురారం,4జనవరి,(ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన మీసాల రాములు గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబానిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి పరామర్శించారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, కసిరెడ్డి నరేష్, పాక్స్ మాజి చైర్మన్ అనుముల నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను తదితరులు ఉన్నారు.

**ఏఎంసి చైర్మన్ పరామర్శ:** మండల కేంద్రానికి చెందిన మీసాల రాములు ఆకస్మిక మృతితో గురువారం ఆయన కుటుంబాన్ని నిడమనూరు మార్కెట్ కమిటి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కటుంబ సభ్యులను ఓదార్చారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం

**పెద్దవూర, జనవరి 4 (ప్రభాతవార్త:**

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నిరి మ్రస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రసా వ్రమి దేవస్థానం అబివృద్ధికి పేయింటింగ్ కొరకు రూ.1,01,116 విరాళంగా ఇరుమాది లచ్చిరెడ్డి అందజేశారు. ఈ అభివృద్ధికి సహకరించడంతో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

...జెడ్పీటిసి వెంకటేశ్వర్‌రెడ్డి

**నాంపల్లి,4జనవరి,(ప్రభాతవార్త:**



నాంపల్లి మండల పరిధిలోని ఎమ్మార్సినందు టిఎస్‌యుటిఎఫ్ నాంపల్లి మండల శాఖ అధ్యక్షులు సిలువేరు నారాయణ,టిఎస్ పిఆర్‌టియు నాంపల్లి మండల అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టిఎస్‌యుటిఎఫ్ 2024, అదేవిదంగా పిఆర్‌టియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఉపాద్యాయ ,ఉద్యోగ ఉపాద్యాయ సమస్యలన్ని త్వరలో పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయులు నాగేశ్వర్‌రావు,కె. సంజీవరావు, నక్క యుగందర్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్‌కుమార్, కార్యదర్శులు మెహతాబ్ ఘని, రజియుద్దిన్, గిరి,సతీష్, ఉపాద్యాయిని, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**తుంగతుర్తి, జనవరి 4 (ప్రభాతవార్త:**



తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. మండలంలోని గానుగుబండ, కొత్తగూడెం నిర్వహించిన ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ గ్రామసభలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించి ఆభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగ్గునాయక్, మహమూద్‌ఆలీ, ఎంపీపీ గుండెగాని కవితరాములుగౌడ్, గాజుల సోమయ్య, ఉపసర్పంచ్ పరమేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి, జనవరి 4 (ప్రభాతవార్త:**



పేదల సంక్షేమం కోసమే ప్రజా పాలన అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు శెట్టి పాలెం గ్రామంలో నిర్వహించిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య, సర్పంచ్ లు చిర్ర మల్లయ్యయాదవ్, మజ్జిగపు పద్మసుధాకర్‌రెడ్డి, ఎంపిటిసిలు చలబట్ల చైతన్య, పల్లా వీరయ్య, ఉపసర ్పంచ్ అమిరెడ్డి పద్మ శేఖర్‌రెడ్డి, ఉగ్గే మునిశ్వర్‌రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**అధికారుల మధ్య సమన్వయం తప్పని సరి**
**సమన్వయంతో ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం**
**జిడబ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**
**పోలీసు, రెవెన్యూ, విద్యుత్, టౌన్‌ప్లానింగ్, శానిటేషన్, హెల్త్ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం**

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొ రేషన్‌కు సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురు వారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యా లయంలో టౌన్ ప్లానింగ్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగాల



అధి కారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిడబ్ల్యుఎంసికి సంబం ధించిన సమస్యలు, అలాగే ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను పరిష్కరించడంలో అధి కారులు పూర్తిగా విఫలమవుతున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఇందుకు గాను వివిధ శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని ఆయా విభాగాల అధికారులు కూడా వారి సిబ్బందికి సహకరిస్తూ సమస్యలపై ఎప్పటికపుడు వారికి తగు సూచనలు అందించాలని బల్దియా వ్యాప్తంగా అనధికార నిర్మాణాలు జరగకుండా రహ దారులను ఆక్రమించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యం గా విస్తరణ క్రమంలో టిడిఆర్ పెండింగ్‌లో ఉండకుండా చూడాలని సూ చించారు. విద్యుత్ సరఫరాలో అవాంతరాలను నిరోధించ డానికి ఎన్‌పిడిసిఎల్ వారి సహకారంతో ఈ సమాచారం బల్దియాకు అంద జేయడం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం సులభ తరం అవు తుందని, వీధి వ్యాపా రులు ట్రాఫిక్ పరంగా ఎదుర్కొనే సమస్య లకు మెప్మా వారి సహకారంతో త్వరితంగా పరిష్క రించ వచ్చని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషన్ డైరెక్టర్ వెంకన్న, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డిపిసి ప్రకాశ్ రెడ్డి, ఏసిపిలు ఖలీల్, శ్రీనివాసరెడ్డి, ఈఈ సంజయ్ కుమార్, పోలీసు అధికారులు ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, సిఐ పి.వెంకన్న పాల్గొన్నారు.

# సెయింట్‌పాల్స్‌లోని ప్రజాపాలన కేంద్రం తనిఖీచేసిన కలెక్టర్

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

జనగామ టౌన్, జనవరి 4 ప్రభాతవార్త :

ప్రతీకేంద్రంలో దరఖాస్తుఫారాలు ఎలా నింపాలో తెలియని వారికి పూర్తి వివరాలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సిబ్బందికి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ఆరుగ్యారంటీ కార్యక్రమం గురువారం పథకాల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూ పార్కు సెంటర్‌లో ఉన్న సెయింట్‌పాల్స్ హైస్కూ ల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాన్ని తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రాలలో దరఖాస్తుల స్వీక రిస్తున్న ప్రక్రియను స్వయంగా పరిశీ లించి దర ఖాస్తులను ఎలా నింపు తున్నారు అనే వివరాలు తెలుసు కున్నారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా స్వీకరించాలని, ప్రతీ కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు ప్రజలు ఎలాంటి సందేహాలు దరఖాస్తుల పూరింపు తదితర సందేహాలు తెలుసు కోవచ్చు నన్నారు. ప్రతీ కేంద్రంలో ప్రజలందరికి కావాల్సి నన్ని దరఖాస్తు ఫారాలు సిద్ధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. కేంద్రానికి వచ్చిన ప్రతీ ఒక్కరి వద్ద నుంచి చివరి దరఖాస్తు తీసుకునే వరకు



సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తుఫారాలు ఎలా నింపాలో తెలియని వారికి పూర్తి వివరాలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ప్రజాపాలన ప్రత్యేక అధికారులు స్థానిక ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామసభలో కానరాని ప్రోటోకాల్

**వేదికపై ఆసీనులైన అధికార పార్టీ నాయకులు**
**పట్టించుకొని ప్రభుత్వ అధికారులు**

ఐనవోలు,జనవరి04,ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత ్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రోటో కాల్ మచ్చుకైనా కనిపించడం లేదు. అధికార పార్టీ నాయకులు అధికారిక కార ్యక్రమాల్లో అంతా తామై నడిపిస్తుండడంతో అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. గురువారం కక్కిరాలపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హాజరయ్యారు. ప్రభుత్వ అధికారిక కార ్యక్రమంలో స్వయంగా తహశీల్దా ్ర్ విక్రమ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభ




వేదికపై ఎలాంటి ప్రభుత ్వ పదవి లేని అధికార పార్టీ నాయకులు ఆసీనులుకావడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. అధికారిక కార ్యక్రమాల్లో పార్టీ నాయకులు ఆసీనులు అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్టు వ ్యహరించడంపై పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారిక కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు పాటించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఉమ్మడి వరంగల్, నల్లగొండ ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం హనుమకొండ జిల్లాలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్యాడ్యుయేట్ ఓటర్ల నమోదు గురించి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్లగొండ శాసన మండలి స్థానానికి నూతనంగా ఓటు హక్కును కల్పించేందుకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ఎన్నిక కమీషన్ ఆదేశాలు జారి చేసిందని తెలిపారు. నాటి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ డిప్లొమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఏ మండలానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఆయా మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర వివరాలతో పాటు జత చేయాల్సి న జిరాక్స్ పత్రాలతో ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని నాయబ్ తహసీల్దార్‌కు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, కాంగ్రెస్ పార్టీ నుండి ఈవి. శ్రీనివాసరావు, బిజెపి నుండి రావు అమరేందర్‌రెడ్డి, బిఎస్పీ నుండి ఎం.మణి, సిపిఎం నుండి గొడుగు వెంకట్, ఎఐఎంఐఎం నుండి సయ్యద్‌ఫైజుల్లా, టిడిపి నుండి శ్యామ్‌సుందర్, వైఎస్ఆర్సీపి నుండి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన ధనుర్మాసోత్స వాలు నార్కట్‌పల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఘనంగా కొనసాగు తున్నాయి. గోదాదేవి విశేష ఆరాధన , అభిషేకములు, అర్చనలు, పాశుర పఠనం భక్తులతో కలిసి చేపడుతున్నారు. ఈ నెల 12న స్వామి వారి కూడారై ఉత్స వం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ప్రతిరోజు ధను ర్మాస ఉత్స వాలలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఇంటిలిజెన్స్ చీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బాబన్న

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఇంటి లిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డిని వరంగల్ కమిష నర్‌రేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తోట బాబన్న హైదారా బాద్‌లోని ఇంటి లిజెన్స్ ప్రధాన కార్యాలయంలో ఆయ నను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబన్న మాట్లాడుతూ గురు సమానులైన శివధర్ రెడ్డిని ఇలా కలుసుకోవడం చాలా సంతోషకరంగా ఉందని, ఆయనపై ఉన్న గురుభక్తితో ఉద్యోగ విషయంతో పాటు తన వ్యక్తిగత విషయాలను చీఫ్ శివధర్ రెడ్డి దృష్టికి తీసుకు పోగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని బాబన్న తెలిపారు. ఉద్యోగ రీత్యా మంచి చెడులకు ఆదుకునే శివధర్ రెడ్డి లాంటి చీఫ్ ఆఫీసర్ అండగా ఉండడం మాలాంటి చిన్నపాటి ఉద్యోగులకు ఎంతో ధైర్యమన్నారు. ఈ నూతన సంవత్స రం సందర్భంగా కిందిస్థాయి ఉద్యోగుల తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలి

## పెండింగ్ భూసేకరణకు జిల్లా కలెక్టర్ ఆదేశం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పెండింగ్ భూసేకరణ కేజ్ సంబంధిత వరంగల్ ఆర్డీఓ వాసుచంద్ర, నర్స ంపేట ఆర్డీఓ కృష్ణవేణి సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ నేషనల్ హైవే ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సేకరణపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించి వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా భూసేకరణ పూర్తి చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన జీఓ నిబంధనల ఆధారంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకుని భూమిని కోల్పోతున్న రైతుల నుంచి అభ్యంతరాలను పరిశీలించి చేసే విధంగా సర్వే వేగవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నిజా నిజాలు తెలుసుకోవాలి

**అనంతగిరి, జనవరి 4 (ప్రభాతవార్త)**



ప్రజాపాలన ధరఖాస్తుల విషయంలో అధికారులు స్పందించాల్సిన స్థానంలో కాంగ్రెస్ నాయకులు స్పందించడం విడ్డూరంగా ఉందని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి, శాంతినగర్ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని తాను అన్నానని, ధరఖాస్తుల విషయంలో కూడా గందరగోళం ఉందని, ధరఖాస్తు ఫారం నింపడంలో అధికారులు ప్రజలకు సరైన అవగాహన కల్పించలేదని అన్నారు. ఈ విషయమే తాను పత్రికాముఖంగా విమర్శిస్తే కాంగ్రెస్ నాయకులు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వాన్ని కానీ, పార్టీని కానీ తాను ఎక్కడా విమర్శించలేదని, కాంగ్రెస్ నాయకులు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. పేద ప్రజలకు, అర్హులకు సంక్షేమ పథకాలు అందాలనేదే తమ ఉద్దేశ్యమన్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలను ఇవ్వడంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.

## ఆటో కార్మికుల ధర్నా,బిక్షాటన

**కట్టంగూర్, జనవరి 4,(ప్రభాతవార్త)**



ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణంతో తమ బతుకులు రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం తమను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో బిక్షాటన చేసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం మండల అధ్యక్షులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ లో ప్రభుత్వం తక్షణమే ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈధర్నాలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు పెండోట నగేష్,కార్యదర్శి దాసరి ప్రవీణ్ నార్కట్పల్లి అధ్యక్షుడు కొప్పు రాములు, తండు నాగయ్య, చంద్రయ్య గోపాల్, అంతటి రమేష్, అంతటి శేఖర్, సైదులు, బద్దం శీను, సత్తయ్య, శీను, రవి, వెంకన్న, గట్టిగొర్ల అంజయ్య, నాగరాజు, గట్టిగొర్ల యాదగిరి, రామలింగయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యం..

**డిండి, జనవరి 4, (ప్రభాతవార్త)**



ప్రజాపాలనలో అభయహస్తం ఆరు గ్యారంటీలకు ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు పొందెందుకు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని శాంతి గూడెం సర్పంచ్ చింతలపూడి ఇందిరాభాస్కర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం శాంతి గూడెంలో నిర్వహించిన ప్రజా పాలన అభయ హస్తం కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమం అందించేందుకు ప్రజలనుండి దరఖాస్తులు గ్రామ సభల ద్వారా తీసుకోవడం జరుగుతుందని, ప్రజలందరూ ఉపయోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాపాలన అధికారులు ఎంపీడీఓ డానియల్, ఏఈ.విజయ్ కుమార్,ఎంపీటీసీ తూం శేఖర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ లాలు, ఏఈవో సాయితేజ, పంచాయతీ కార్యదర్శి రహీమ్, నాగేంద్రమ్మ, స్వామి, గణేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచారహక్కు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**



సమాచార హక్కు పరిరక్షణ సమితి 2024 కాలెండర్‌ను హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ సూరేపల్లి నందా ఆవిష్కరించారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర హైకోర్టు లో సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు, కార్మిక శాఖ తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది డీ.ఎల్.పాండు, సమాచార హక్కు పరిరక్షణ సమితి సెక్రెటరీ జనరల్ డా.పప్పుల ధర్మరాజు ల తో కలిసి కాలెండర్‌ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసంద ర్భంగా జస్టిస్ సూరేపల్లి నందా మాట్లాడుతూ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక కార్య క్రమాలను అభినందించారు. చట్టాలపై, హక్కులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన చైతన్యం కల్పించాలని సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డా. బొమ్మరబోయిన కేశవులు మాట్లాడుతూ 2009 నుంచి సంస్థ చేపట్టిన కార్యకలాపాలను, ఇటీవల జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ చేపట్టిన ఓటరు చైతన్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులను వివరించారు. పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా సమాచార హక్కు పరిరక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. 2024 సంవత్సరంలో కూడా తమ సంస్థ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి పోలగోని శివాజీగౌడ్,మహాత్మాగాంధీ లా కళాశాల విద్యార్థి పప్పుల సునీత్, కృపాటి శ్రీను పాల్గొన్నారు.

## గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి బూర

**కట్టంగూర్, జనవరి 4,(ప్రభాతవార్త)**



మండలంలోని పరడకు చెందిన గీత కార్మికుడు తండ యాదయ్యగౌడ్ ఇటీవల తాటిచెట్టుపైనుంచి పడి తీవ్రంగా గాయపడి నార్కట్‌పల్లిలోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్యగౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యుల నుంచి యాదయ్యగౌడ్ ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు నకిరెకంటి మొగులయ్య, మైలా నర్సింహ, పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, బందారపు లింగస్వామి, కొండ శివ, బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడి పోస్టర్ ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి, జనవరి 4,(ప్రభాతవార్త)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ ముట్టడి సంబంధించిన పోస్టర్ను గురువారం క్రాంతి కాలేజ్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవర కొండ డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతు భారతదేశ విద్య రంగాన్ని కాపాడుదాం దేశాన్ని కాపాడాలనే లక్ష్యంతో జనవరి 12న ఐక్య విద్యార్థి సంఘాల అధ్వర్యంలో చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి తర్వాత ఉన్నత విద్యపై ప్రమాదకరమైన స్థాయికి చేరుకుంటుందని, బిజెపీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా మతపరమైన విధ్వంసక పథకంతో ఇదే ఒక రాజ్యాంగ స్ఫూర్తికి భావ వ్యక్తీకరణ బిన్నంగా నూతన విద్య విధానం పేరుతో విద్యారంగాన్ని కాషాయకరణం కోరుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, మండల అధ్యక్షకార్యదర్శులు జై. చరణ్, కొర్ర లక్ష్మణ్ నాయక్, రమావత్ గోపి, రోహిత్, వికాస్, రాకేష్, మానస, మహేశ్వరి, లలిత, సంధ్య, శివ, గణేష్, రాహుల్, నవీన్సాయి, టిల్లు, వరుణ్ పాల్గొన్నారు.



## రామన్నపేట ఎంపిపి జ్యోతిపై అవిశ్వాసం

**ఆర్డీఓకు వినతి**

**రామన్నపేట, జనవరి 4,(ప్రభాతవార్త)**



రామన్నపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కన్నెబోయిన జ్యోతి పై అవిశ్వాసం ప్రకటిస్తూ పదిమంది ఎంపీటీసీ సభ్యులు గురువారం చౌటుప్పల్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిలు మాట్లాడుతూ ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీల యొక్క అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోకుండా , అధికారాన్ని అడ్డం పెట్టుకొని నిధుల దుర్వినియోగం చేస్తూ అవినీతికి పాల్పడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, మండల పరిషత్ తీర్మానాలకు వ్యతిరేకంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. అందువలన మేము పదిమంది ఎంపీటీసీలము రామన్నపేట మండల కేంద్రంలో సమావేశమై ఆమెపై అవిశ్వాసము ప్రకటిస్తూ మద్దతు ఉపసంహరించుకుంటున్నామని వారు తెలిపారు. తక్షణమే ఆమెను మండల ప్రజా పరిషత్ ఆధ్యక్ష పదవి నుండి తొలగించుటకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. అవిశ్వాసం ప్రకటించిన ఎంపీటీసీలు వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పూస బాలమణి, బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్, ఏనుగు పుష్పమ్మ, గోగు పద్మ, హర్షిని తదితరులున్నారు.

## మతం పేరుతో వివాదాలు సృష్టిస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలి

**కొండమల్లేపల్లి, జనవరి 4,(ప్రభాతవార్త)**



మత విద్వేషాలకు రెచ్చగొట్టి మతం పేరుతో వివాదాలకు కారణమవుతున్న ఓ వ్యక్తిపై పోలీసులు విచారణ జరిపి సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని యూనైటెడ్ క్రిస్టియన్ సర్వీస్ సొసైటీ మండల అధ్యక్షుడు ఆర్ జక్కరయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల పాలశీతలీకరణ కేంద్రంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సదరు వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేసినట్లు ఆయన తెలిపారు. నిజనిజలపై తగు విచారణ జరిపి మత విద్వేషాలు సృష్టించి శాంతిభద్రలపై భంగం కలిగిస్తున్న గోపిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు గోనె సాల్మన్ రాజ్కు క్రిస్టియన్ మైనార్టీ ప్రొటెస్టంట్ కోటలో నామినేట్ పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు వంశిరాజ్, ఏ. ఎలిషా, మార్క్,షాలెంరాజు,సుధాకర్, కప్పెర ఎలస్వామి, ఎర్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# పథకాలకు పైరవీదారుల మాటలు నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి, ప్రభాతవార్త :** ఆరు పథకాల అమలుకు ధరఖాస్తు తప్పనిసరిగా చేసుకుని పథకాలకు పైరవిదారుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో ఆరు పథకాలకు సంబంధించిన ధరఖాస్తులు ప్రజల నుండి అధికారులు స్వీకరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్ హాజరై పరిశీలన చేసి ఆరు పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకోవాలని, అధికారులు అందజేసిన ఫారాలలోనే తమ డేటా నింపి ఇవ్వాలని, బయట దొరికే ఫామ్‌లు చెల్లవని, పథకాలకు పైరవీదారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీరాములు, ఎమ్మార్వో శంషుద్దీన్, ఎంపీపీ భవాని పవన్‌కుమార్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీడీవో రాజు, కో.ఆప్షన్ జాంగిర్, సలీం,



ఎంపీటీసీ సదానందం, గోవింద్, రవి, ఎరుకలి వెంకటయ్యగౌడ్, ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజా పాలన

### ..ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

**త్రిపురారం, 4జనవరి, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కొరకే ప్రజా పాలన కార్యక్రమం అని అర్హులైన లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనుమలు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని టీం లీడర్ వి.సత్యప్రభతో కలిసి లబ్ధిదారులనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి, రైతుభరోసా, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, గృహాజ్యోతి పథకాలకు సంబందించిన లబ్ధిదారులనుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత నెల 28నుండి ఈ నెల 6 వరకు నర్వహించనున్న గ్రామ సభలో ప్రభుత్వం అందజేస్తున్న నిర్ధేశిత ధరఖాస్తు నమూనాలోనే ఆర్జీలు సమర్పించాలన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో ప్రాధాన్యత క్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఆర్జీదారులు ఆంధోళన చెందకుండా తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. అంతకుముందు నియోజకవర్గ ప్రత్యేక అధికారి హౌజింగ్ పిడి రాజ్‌కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డు కొరకు



ధరఖాస్తు చేసేవారు తెల్లకాగితంపై తమ పూర్తి వివరాలను రాసి గ్రామ సభలో అందజేయాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిని పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుమల పాండమ్మ, జెడ్పీటిసి ధనావత్ భారతి, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎపివో శ్యామల, ఏపిఎం అశోక్ కుమార్, ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, నాయకులు అనుముల నర్సిరెడ్డి, చిలుముల శ్రీను, అనంతరెడ్డి, అనుముల వెంకట్‌రెడినడ, అంబటి సోమయ్య, పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**కట్టంగూర్, జనవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి ప్రజాసంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని కలిమెర, కురుమర్తిలలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నీరుపేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క దరఖాస్తులోనే 6 పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన పథకాలు అమలు చేయడం ఎన్నికల హామీలు ఒకే సారి అమలవుతాయని వీరేశం పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని నారగూడెంలో ప్రజాపథం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, స్పెషల్ ఆఫీసర్ విజయేందర్‌రెడ్డి, మండల తహశీల్దార్ డొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ ,మండల పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు గుర్రం సైదులు, పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, కర్మిక్కు పూలమ్మ, ఉపసర్పంచి ఎర్రమాద నర్సిరెడ్డి, ఎంపిటిసిలు పాలడుగు హరికృష్ణ, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, చుక్కా జ్యోతిసైదులు, పార్టీ నాయకులు దార బిక్షం, బూరుగు శ్రీను, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో భూమి,భుక్తి కోసం కార్మిక సంక్షేమంకోసం పోరాడింది కమ్యూనిస్టులే



సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గసభ్యురాలు పశ్య పద్మ

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంతంలో భూమికోసం, భుక్తి కోసం కార్మిక సంక్షేమంకోసం ప్రజా ఉద్యమాలు చేసింది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యురాలు, రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. గురువారం దివంగత కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాపసభలో ఆమె మాట్లాడుతూ పశ్య వెంకటరెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు సాయుధ పోరాటకాలం నుండి ఈనాటి వరకు సిపిఐ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడారన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో పశ్య కుటుంబాలకు కమ్యూనిస్ట్ పార్టీకి విడదీయలేని అవినాభావ సంబంధం ఉందన్నారు. అమరుల ఆశయాలను సాధించాలంటే వారి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలన్నారు. దేశంలో పేదరికం పెరిగిపోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అభివృద్ధి అంటూ చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విచ్చిన్న రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధిలాంటి అంశాలకు బడ్జెట్ కేటాయింపులు చాలా తక్కువ అవుతున్నాయని విమర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఎదుర్కొనేందుకు 38పార్టీలు కలిసి ఇండియన్ కూటమిగా ఏర్పడ్డాయన్నారు. అన్ని పార్టీలు ఐక్యమై మతతత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక బిజెపిపార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపిఐ సీనియర్ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి, పశ్య రాంరెడ్డి, పశ్య కన్నమ్మ, పశ్య పిచ్చమ్మ కుటుంబాలు పేద ప్రజలపక్షాన కమ్యూనిస్ట్ జెండా నీడలో ప్రజా ఉద్యమాలు చేశారన్నారు. కష్టాలు, నష్టాలుపడి ప్రజలకు ఉపయోగపడేలా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ఘనత ఈ కుటుంబాలదన్నారు. నేటి పైరవీల, అవినీతి సమాజంలో నీచ రాజకీయాలు కాకుండా పశ్య వెంకటరెడ్డిలా ప్రజా ఉద్యమాలు నడిపించాలన్నారు.

### 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండేలా కార్యాచరణ.....

కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి వర్ధంతిసభలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో 24 గంటలు వైద్యం అందుబాటులో లేకపోవడంవలన అనేక మంది సకాలంలో వైద్యం అందక అకాల మృత్యువాత పడుతున్నారని దానిని అధిగమించేలా ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని జబ్బుల వైద్యనిపుణులు ముఖ్యంగా గుండె సంబంధిత వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. హుజూర్‌నగర్‌కు చెందిన ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందరు వైద్యులు అందుబాటులో ఉండేలా కృషి చేద్దామని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు వుస్తెల సృజన, సిపిఐ నాయకులు కంబాల శ్రీనివాస్, ధూళిపాల ధనుంజయనాయుడు, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, దేవరంమల్లీశ్వరి, కెవిఎన్.మూర్తి, ఉప్పుతల కోటమ్మ, కొప్పోజు సూర్యనారాయణ, జడ శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, దొడ్డ వెంకటయ్య, దొంతగాని సత్యనారాయణ, మల్లయ్య, ఎల్లావుల రమేష్, జక్కుల రమేష్, గోపనబోయిన వెంకటేశ్వర్లు, అమరవరపు పున్నయ్య, లక్ష్మి, సింహాద్రి, కాంగ్రెస్ నాయకులు తన్నీరు మల్లికార్జున్‌రావు, సిపిఎం నాయకులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, బిఆర్ఎస్ నాయకులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు గొట్టె వెంకటరామయ్య, కోట సూర్యప్రకాశరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, రైస్‌మిల్లర్స్, పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నల్లగొండ పండ్ల వ్యాపారస్తుల యూనియన్ అధ్యక్షునిగా ఎండి అరిఫ్

నల్లగొండ అర్బన్, జనవరి 04,(ప్రభాతవార్త):



నల్లగొండ పండ్ల వ్యాపారస్తుల యూనియన్ పట్టణ అధ్యక్షునిగా ఎండి అరిఫ్, ఉపాధ్యక్షులుగా జి.కృష్ణ కమిటి సభ్యులుగా అబ్దుల్ కరీం, ఎండి జాఫర్, ఎండి వహీద్, ఎండి ఉస్మాన్,రాము, కలమ్మ, సునీత, లక్ష్మమ్మ, తదితరులు ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన పండ్ల వ్యాపారస్తుల యూనియన్ అధ్యక్షుని కమిటి సభ్యులను కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ అలి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షుడైన ఆరిఫ్ మాట్లాడుతూ పట్టణ పండ్ల వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ముందుంటానని పేర్కొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


గుర్రంపోడ్, జనవరి 04, (ప్రభాతవార్త):



టిఎస్‌యుటిఎఫ్ గుర్రంపోడ్ మండల శాఖ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జెడ్పిహెచ్‌ఎస్ గుర్రంపోడ్ కాంప్లెక్స్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు యం. జ్యోతి, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.అరుణ, పి. శ్యాంకుమార్, మండల అధ్యక్షులు కె. మధుసూదన్, ఉపాధ్యక్షులు బి.నాగయ్య, ప్రధాన కార్యదర్శి బి.సైదులు, కార్యవర్గ సభ్యులు బి. పాండరయ్య, పిఎస్‌ఆర్ డేవిడ్, యన్.రమేష్, యండి మొయినొద్దిన్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు కెజిబివి ఉపాధ్యాయులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వెలిమినేడు మండల ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ

చిట్యాల రూరల్, జనవరి 04, (ప్రభాతవార్త):



చిట్యాల మండలంలని వెలిమినేడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని వెలిమినేడు మండల సాధన సమితి పలువురు గ్రామస్తులు కోరగా గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెలిమినేడు గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెలిమినేడు మండల ఏర్పాటుకు హామీ ఇచ్చారు. దీంతో వెలిమినేడు మండల సాధన సమితి సభ్యులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.మండల ఏర్పాటుకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు ఈసందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆ గ్రామ ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప, మండల సాధన సమితి గౌరవాధ్యక్షులు దేశబోయిన నర్సింహ్మా, అధ్యక్షులు పోలగోని శివప్రసాద్, కార్యదర్శి కూనూరు గణేష్,సహాయ కార్యదర్శి గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయహస్తం హామీల అమలుకు ప్రభుత్వం కృషి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, జనవరి 4, (ప్రభాతవార్త):

అభయహస్తం హామీలను అర్హులందరికి అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండల కేంద్రంలో కేతేపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ అధ్యక్షతన గురువారం జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఉద్యోగాలు, ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ పడగానే తన స్వంత నిధులతో నకిరేకల్ ఉద్యోగార్థులందరికి అనుభవమున్న వారితో ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తానని ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తానని అన్నారు. మండల కేంద్రంలో జాతీయ రహదారిపై జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో ఫ్లైవర్ నిర్మాణానికి కృషి చేస్తానని, హైద్రాబాద్ వెళ్ళే ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపే విధంగా చేస్తానని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా గురువారం అభయహస్తం



హామీల దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పి.శేఖర్, పిఎసిఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, ఎంపిడిఓ వై.హరికృష్ణ, తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం, కేతేపల్లి కార్యదర్శి వెంకన్న, గ్రామపంచాయతీ పాలక వర్గం నాయకులు కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

కొండమల్లేపల్లి, జనవరి 4,(ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలందరికీ 100 రోజుల్లో సంక్షేమ పథకాలు అందజేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని ఆరు గ్యారెంటీల అభయ హస్తం దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేసేలా సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నిరుపేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఒక్క దరఖాస్తులోనే 6 పథకాలకు సంబం ధించిన వివరాలతో కూడిన పథకాలు అమలు చేయడం ఎన్నికల హామీలు ఒకే సారి అమలవు తాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ్మా, పీఏసీ ఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మండల కోఆప్షన్ మెంబర్ యంఏ సిరాజ్ఖాన్, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఉట్కూరి వేమన్‌రెడ్డి, నాయిని ప్రభాకర్‌రెడ్డి, అందుగుల ముత్యాలు, వస్కుల బక్కలయ్య, యంఏ ఖైసరాఖాన్, కోట్ల జగదీష్, పెద్దిశెట్టి సుధాకర్, బూడిద మల్లేష్, యంపిడివో బాలరాజరెడ్డి, తహశీల్దార్ దివ్యరెడ్డి, ఎపివో శ్రీనివాస్, ఏవో వీరబాబు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ ఇండస్ట్రీస్ విస్తరణను నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాలరూరల్, జనవరి 04, (ప్రభాతవార్త):

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణ పనులను వెంటనే నిలిపివేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూపనర్సింహ, పలువురు గ్రామ యువకులు గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కంపెనీ విస్తరణను జరగకుండా చూస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యువకులు వడ్డెపల్లి శివప్రసాద్, అంతటి సాయికుమార్, కూరాకుల శివకుమార్, మేడి శివకుమార్, కంచుకొమ్ముల దయాకర్, గుర్రం దేవరాజ్, పగడాల నవీన్, కోరగోని దుర్గాప్రసాద్, సామభరత్ సింహారెడ్డి, గుండపల్లి సైదులు, మహాంకాలమహేష్, ప్రసాద్,



ముప్పిడి ప్రసాద్, గోలి వెంకటేష్, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

డిండి, జనవరి 4,(ప్రభాతవార్త



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డిండి యందు టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ -2024ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,యుటిఎఫ్ సీనియర్ నాయకులుపెంటావతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సాంస్కృతిక కన్వీనర్ శ్రీగిరి యాదయ్య,మండల అధ్యక్షులు జి.రామారావు,ఉపాధ్యక్షులు సుజాత,ప్రధాన కార్యదర్శి పవన్ నారోజు,నాయకులు శ్రీధర్,అనిత,షాహిన్,సరోజ పాల్గొన్నారు.

## మహిళలు లేకుంటే సృష్టేలేదు : ఎంపిపి

నకిరేకల్, జనవరి 4,(ప్రభాతవార్త




భేటీబచావో భేటీపడవో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నకిరేకల్ యంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు నకిరేకల్ మండలకేంద్రంలోని బాలికల హైస్కూల్ నిర్వహించిన ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మహిళాలేకుంటే ఈ సృష్టేలేదని,కాని నేటిసమాజం గర్భంలో ఆడశిశువుఅని తెలితే,గర్భంలోనే వారిని చంపేస్తున్నారని, లింగనిర్ధారణ పరిక్షలుచేస్తే ఉపేంచేది లేదని, ప్రతి మగవారు స్త్రీలపట్ల గౌరవంతో మెలగాలని,ఆడపిల్లలను తల్లిదండ్రులు ఉన్నతస్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలని వారు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం కూడా స్త్రీల అభ్యున్నతికి అనేకరకాలైన అవకాశాలు కల్పిస్తుందని వారు సూచించారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

జప్తివీరప్పగూడెం(మిర్యాలగూడ),జనవరి 4 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారుల నుండి నిర్దేశించిన కౌంటర్ల ద్వారా అధికారులు దరఖాస్తులను స్వీకరించాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమాన్ని సర్పంచ్ పేలప్రోలు శ్రీలతలో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని, లబ్దిదారులకు అవసరమైన దరఖాస్తులను ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందని, జీరాక్స్ పత్రులను




వినియోగించరాదన్నారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల్లో లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంచాయతీ కార్యదర్శులు ఏర్పాటు చేయాలన్నారు. మండల విద్యుత్ అమర్‌సింగ్‌నాయక్, అర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఉమ, కాంగ్రెస్ నాయకులు చలపతిరావు, పంచాయతీ కార్యదర్శులు సింగం వెంకటరమణ,సుచరిత, శివ, రమేష్, సుష్మా, ఎఎన్ఎం లలితా, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, అశావర్కర్ రజిత,వివోఎ లక్ష్మిపార్వతి, బివికెలు భాగ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ వార్త

## ఎమ్మెల్యే వేములను కలిసిన పారిజాత నర్సింహగౌడ్

చిట్యాలరూరల్, జనవరి 04, ప్రభాతవార్త:

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అంతటి పారిజాతనర్సింహగౌడ్ దంపతులు గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారిగా అగ్రామానికి విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

### -బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు సైదులుమాదిగ

మిర్యాలగూడ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త




ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా అధికారులు కృషి చేయాలని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుమాదిగ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అభయహస్తం పేరుతో గ్యారెంటీలకు అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ షఫీ, పంచాయతీ కార్యదర్శి లావణ్య, మండల కాంగ్రెస్ నాయకులు జక్కుల యల్లయ్యయాదవ్, సీనియర్‌నాయకుడు అంజయ్యయాదవ్, లింగయ్యయాదవ్, వీరేపల్లి రామకృష్ణారావు, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, నాగరాజు, వినోద్,అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ, అశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయలకు సన్మానం

నేరేడుచర్లటౌన్ జనవరి 4 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దిర్సించర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2015 జూలై, 2023 సెప్టెంబర్ 17వరకు 8సంవత్సరాలపైన పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి పాఠశాలకు విశిష్ట సేవలందించి బదిలీ అయిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పి.సత్యనారాయణరెడ్డిలను పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పుర ప్రముఖులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలో పనిచేస్తున్న తమ ఉపాధ్యాయుల బృందం అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందదానికి తమ వంతు కృషి బాధ్యతలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి, పుర ప్రముఖులు వసంతరెడ్డి, పంగ నాగరాజు, వరాల సైదులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినీ కట్ల మాధవి, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి, వల్లూరి శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, వెంకటలక్ష్మి, సబియా,వెంకటకృష్ణ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల ప్రత్యేక ప్రార్ధనలు

నల్లగొండ అర్బన్, జనవరి 04,ప్రభాతవార్త:



క్రిస్టియన్‌లు సేవకు మారుపేరని ఉమ్మడి నల్లగొండ క్రైస్తవులచైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేకల భద్రాద్రి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు కష్టాలు తొలగిపోవాలని వారికోసం ఎప్పుడు ప్రార్ధనలు నిర్వహిస్తారని అన్నారు. నల్లగొండ నియోజకవర్గంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడంలో క్రైస్తవుల పాత్ర ఎంతో వుందనిపేర్కొన్నారు. రూ.16వేలకు మందికి పైగా క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచారని వెల్లడించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. ప్రత్యేక ప్రార్ధనలు విడుదల కార్యక్రమంలో నల్లగొండ నియోజకవర్గంలో పాస్టర్స్ క్రైస్తవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో నల్లగొండ హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ పీటర్ డేవిడ్, సిస్టర్స్‌సిల్వియా డేవిడ్, ప్రవీణ్, విలియమ్స్, సామెల్, పురుషోత్తం, జేమ్స్, క్రిస్టఫర్, ప్రసాద్, సామెల్, కాశీమల్ల సరోజమ్మ, సుందర్‌రాజ్, విజయ్, వినోద్, రంజిత్, మధుసూదన్,జాన్ పాస్టర్లు పాల్గొన్నారు.

## ఎంపిఎల్ ఇండస్ట్రీస్ విస్తరణను నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాలరూరల్, జనవరి 04, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న ఎంపిఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ స్పాంజ్, ఐరన్ పరిశ్రమ విస్తరణ పనులను వెంటనే నిలిపివేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూపనర్సింహ, పలువురు గ్రామ యువకులు గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కంపెనీ విస్తరణను జరగకుండా చూస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కాల్వపల్లితండా(మిర్యాలగూడరూరల్),జనవరి 4 ప్రభాతవార్త



ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ టీమ్‌లీడర్, ఎంపిఓ వీరారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లితండాలో నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం 6గ్యారంటీల దరఖాస్తు కార్యక్రమాన్ని ఎంపిఓ వీరారెడ్డి, సర్పంచ్ అలెగ్జాండర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఈనెల 6వరకు కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా సేవానాయక్, టిఎ సౌజన్య, పంచాయతీ కార్యదర్శులు సంతోష, నవీన్‌కుమార్, జగదీష్, సతీష్, అంగన్‌వాడీ టీచర్, అశావర్కర్, ఫీల్డ్‌అసిస్టెంట్, నాయకులు జంగిలి లింగయ్య, ప్రతాప్‌సింగ్, సాలయ్య, మౌలాలీ, లింగానాయక్, రమేష్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య శ్రీరామ అక్షింతలు

గోగువారిగూడెం(మిర్యాలగూడరూరల్), జనవరి 4 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో గురువారం అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా కలశాలలో పంపించిన అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. అక్షింతలతో పాటు రామమందిరి చిత్రపటం వివరాలతో కూడిన కరపత్రాన్ని అందజేశారు. అక్షింతలు పంపిణీ చేసే వారు జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ గృహల ముందుకు రాగా గృహస్తులు వారికి స్వాగతం పలుకుతూ సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో అక్షింతలు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి వెంకటేశ్వర్‌రావు, ఉట్ల సైదారావు, పూజారి బందనకంటి ద్రోణాచారి, మైలపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండ్ల మట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యయాదవ్, పగిడి సురేష్‌యాదవ్, జంగా ప్రశాంత్, మట్టిపల్లి సతీష్, ఏడుకొండలు, జంగా సురేష్‌బాబుయాదవ్, మేకల రామలింగం, వినయ్, నీరుడు అంజయ్య,మట్టిపల్లి నాగరాజు, సంజయ్, విక్కీ, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

– మేరావత్ మునినాయక్

తిరుమలగిరి సాగర్, జనవరి 04, ప్రభాతవార్త:

ఆరు గ్యారెంటీల అమలు ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకునితండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల



సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అధికారంలోకి వచ్చిన 24 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 10 లక్షల రూపాయలకు పెంపు వంటి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. మరికొన్ని గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రజల వద్దకు పాలన తీసుకొని రావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మేరావత్ కొండ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మేరావత్ బిచ్చాలునాయక్, మేరావత్ నాగేందర్‌నాయక్, అధికారులు జానకిరాములు, నరేందర్, జ్యోతి, సత్యనారాయణ, కనకతార, బ్రహ్మాచారి, ముని, హరిచంద్ర, విజయ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులపై లైంగిక వేధింపులను అరికట్టాలి

– ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి

తిరుమలగిరి సాగర్, జనవరి 04, ప్రభాతవార్త:

విద్యార్థులపై జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపులను అరికట్టాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. గురువారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో డిస్ట్రిక్ హబ్, ఉమెన్ ఎంపవర్మెంట్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలను పుట్టనివ్వాలి, ఎదగనివ్వాలి, అలాగే పిల్లల ఎదుగుదలకు సరైన పౌష్టికాహారం అందించాలని ఆమె సూచించారు. అత్యాచారాలు, భ్రూణ హత్యలు, బాల కార్మికతను అధిగమించేంచాలంటే చదువు అనేది ఆయుధంగా ఎన్నుకొని లక్ష్యాన్ని చేరువగా ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి సౌకర్యాలను



కేజీబీవీ గురుకుల, ఆదర్శ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వో కవిత, టీచర్స్ సుల్తానా, పుష్పలత, సూపర్‌వైజర్ నాగమణి, విజయలక్ష్మి, యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రమణ, ఝాన్సీ, పుష్ప, కళావతి, పాపమ్మ తదితరులు ఉన్నారు.

# వనభోజనాలు వద్దు టీమ్స్ మిషన్లు ముద్దు

ప్రభాతవార్త– బాలసముద్ర:

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమల్లో ఆర్టీసి కండక్టర్ డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడటం తెలుసుకొని అధిక సంఖ్యలో ప్రయాణికులు మహాలక్ష్మి పథకము మహిళలు అధికంగా ఉపయోగించడం వల్ల బస్సులు నడిపే డ్రైవర్లకు, జీరో టికెట్టు కొట్టడం వల్ల కండక్టర్లకే అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు డ్యూటీ చేసి శారీరకంగా అలసట చెందడం వలన మరుసటి రోజు డ్యూటీ చేయలేని స్థితిలో ఉంటున్నారు. దీని దృష్టిలో పెట్టుకొని వారికి కొంత ఊరట కలిగించాలనే ఉద్దేశంతో మేనేజ్మెంట్ ప్రతి డిపోలో వనభోజనాలు ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్లకు ఆదేశాలు వచ్చాయి. పై ఆదేశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని డిపో మేనేజర్లు ప్రయత్నం చేస్తున్నారు. కానీ కార్మికులు కార్మిక సంఘాలు, మాత్రం మాకు ఈ వన భోజనాలు వద్దంటూ వ్యతిరేకిస్తున్నారు. ఒక పక్క తమ సమస్యలు అనేక అనేకం పెండింగ్లో ఉండగా ప్రస్తుత పరిస్థితిలో ఈ వనభోజనాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. తమకు డిపోల్లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ముఖ్యంగా టీమ్స్ మిషన్ల పని చేయక డ్యూటీలో లైన్ మీద అనేక ఇబ్బందులకు గురవుతున్నా ఎవరు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. అలాగే యూనిఫారం లేక గత మూడు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నా ఎవరు పట్టించుకోలేదు అని అంటున్నారు. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని ఈ వనభోజనాలకు చేసే ఖర్చును మేనేజ్మెంట్ టీమ్స్ మిషన్లకి, యూనిఫామ్‌కి ఇతర వాటికి ఉపయోగిస్తే మంచదని అనేక డిపోల్లో కార్మిక సంఘ నాయకులు, కొన్ని డిపోల్లో డిపో మేనేజర్లకు మెమోరాండం ఇచ్చారు. ఈ జిల్లాలో కూడ అనేక మంది కార్మికులు కార్మిక సంఘ నాయకులు ఈ వన భోజనాలు వ్యతిరేకిస్తామంటూ ప్రభాతవార్తతో తెలియజేశారు. మేనేజ్మెంట్‌కి మాపై చిత్తశుద్ధి ఉంటే వనభోజనాలకు అయ్యే ఖర్చును వెంటనే టీమ్స్ మిషన్లకు, యూనిఫారం కొరకు ఖర్చు చేయాలని వారు తెలియజేశారు.

# బడి.. గుడి.. చెంత బ్రాండీ షాపు..!

-అసౌకర్యానికి గురవుతున్న భక్తులు

-విద్యార్థుల తల్లిదండ్రులు

-నిబంధనలు పట్టని పరకాల ఎక్సైజ్

పరకాల–ప్రభాతవార్త

బడి, గుడిలాంటి ప్రార్థన మందిరాల చెంత బ్రాండీ షాపులను అనుమతించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ బ్రేఖాతర్.భూపాలపల్లి జాతీయ రహదారి రోడ్డు పక్కనే ఇటీవల నూతనంగా వైన్ షాపును ప్రారంభించారు. ఒకవైపు బడి,మరోవైపు గుడి(కనకదుర్గమ్మ దేవాలయం) ఉన్నాయి.లంచ్ అవర్‌లో తమ పిల్లల కోసం ఇంటి నుంచి తల్లిదండ్రులు టిఫిన్ బాక్సులు తీసుకువెళ్లి ఇస్తుంటారు.అలాగే పలువురు భక్తులు కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తుంటారు.ఉదయం పూట ఖాళీ సీసాలు ఆ ప్రాంతంలో సాక్షాత్కరిస్తుంటాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇక్కడ బ్రాండీ షాపు ప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,భక్తులు అవస్థలకు గురి అవుతున్నారని మహిళా మండలి సభ్యులు ఆరోపించిన విషయం తెలిసిందే.తాజాగా పరకాల ఎక్సైజ్ కార్యాలయంలో అధికారికి ఈ మేరకు స్థానికుడు పోతిరెడ్డి నరేష్ ఫిర్యాదు చేశారు.ఇక్కడ వైన్స్ షాపులన్నీ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సిట్టింగ్ రూమ్‌లలో తుప్పు పట్టిన మూత్రశాలలు దర్శనమిస్తున్నాయి.టాయిలెట్లు అసలే కానరావు. అయినా ఎక్సైజ్ అధికారులు మాత్రం ధ్రువీకరిస్తారు. ఎంత విచిత్రమని మద్యపానప్రియులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## పేదలందరికీ ప్రభుత్వ పథకాలు, ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ



ఆలేరు, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించేందుకు చేపట్టిన ప్రజాపాలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి మహేష్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో 7వ వార్డు సిల్క్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, హనీఫ్, యాట విజయ లక్ష్మి, రాంబాబు, పరుశ నాగరాజు, అశోక్, బొడ్డు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా జర్నలిస్టుల బలోపేతానికి కృషి జరగాలి



ఆలేరు ప్రభాతవార్త:

ప్రింట్ మీడియా జర్నలిస్టుల బలోపేతానికి కృషి జరగాలని, ఆలేరు ప్రింట్ మీడియా జర్నలిస్టులు మహమ్మద్ కుర్షిత్ పాషా, యేలుగల కుమారస్వామి అన్నారు. ఆలేరు ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సమావేశం ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు కుర్షిత్ పాషా అధ్యక్షతన గురువారం రహదారి బంగ్లా అతిథి గృహంలో నిర్వహించారు. విలేఖరుల సమస్యలపై వివిధ అంశాలను చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో పలు పత్రికల విలేఖరులు శ్యామల సిద్దులు, కొరుటూరు ఉపేందర్, కుల సిద్దులు, చింతకింది వెంకటేష్, సిరిగిరి స్వామి, దూడల సాగర్, జహంగీర్, శంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

తిరుమలగిరి సాగర్, జనవరి 04, ప్రభాతవార్త:

మానవ సేవే మాధవ సేవ అంటూ బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి అన్నదానం చేశారు. గురువారం తిరుమలగిరి మండలం ఎర్రచెరువుతండాకు చెందిన రమావత్ స్వామి (50) మృతి చెందారు. ఆయన అంత్యక్రియల అనంతరం గ్రామ ఉప సర్పంచ్ రమేష్ ద్వారా మాకు తెలియజేయగానే ఆ కుటుంబానికి అండగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకు బుసిరెడ్డి పౌండేషన్ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందన్నారు. సహాయ చేయదానికి నెంబర్ 9581742356 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఆయన వెంట పౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



## ఆరు నెలల్లో ఆరు హామీలు అమలు చేస్తాం

అడ్డగూడూరు ప్రభాతవార్త:




ప్రతిపక్షాల ఉలిక్కిపడొద్దు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ఆరు నెలల్లో అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు మారిశెట్టి మల్లేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు రోజులకే రెండు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ప్రభుత్వమే వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షల వరకు పెంచి ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన ప్రతిపక్షాలు ఓపిక లేని ఉలిక్కిపాటు ఎందుకో ప్రజలు గమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్ల తర్వాత డిసెంబర్ 3న నిజమైన తెలంగాణ వచ్చిందని ప్రజలు భావిస్తున్నారని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తామన్నారు. తెలంగాణను సంక్షేమ రాష్ట్రంగా, అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారు

**-కేటీఆర్ వ్యాఖ్యాలపై ప్రభుత్వ విప్ అయిలయ్య ఫైర్**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మండిపడ్డారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ .. కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోపెట్టినా ఇంకా మారలేదని, వారికి ప్రజలు 9 సంవత్సరాలు అవకాశం ఇచ్చినా ఏ ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు, పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వలేదని, శాసనసభలో ఇంట్లో కూర్చోబెట్టినంటే లోక్ సభ ఎన్నికల్లో కూడా మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెడతారని జోష్యం చెప్పారు. ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లో ఇచ్చిన హామీలో 2 హామీలు నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ ప్రజా పాలనలో ఐదు గ్యారెంటీల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకోవడం చూసి ప్రభుత్వంకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఈ పిచ్చి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది ఏళ్ళు పరిపాలన చేసినా ప్రజలను మీరు విస్మరించినందుకే మీకు తెలంగాణ రాష్ట్రంలో బుద్ధి చెప్పారని అన్నారు. బీజేపీకి, బీఆర్ఎస్ పార్టీ బీ టీంగా పని చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీవి 420 పథకాలు అని మాట్లాడిన మాటలు వెంటనే ఉపసంహరించుకోవాలని అయిలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పి సీఈఓ కృష్ణారెడ్డి కోరారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, నాగాయపల్లి, గోపాలపురం, కొండాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఐదు గ్యారంటీల పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డు ఉన్న లేకున్నా దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ 6వ తారీకు వరకు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాసుందర్, తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఒ వెంకటేశ్వర్లు, ఏవో దుర్గేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, వ్యవసాయ శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం మోతీరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గోగుల గుట్ట తండాకు చెందిన లావూరి మంజ్యా నాయక్ మరణించడంతో వారి కుటుంబానికి మాజీ ఎంపీటీసీ సునావత్ ఉమ్లా నాయక్ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ విజయ్ నాయక్, సురేష్ నాయక్, లావూరి తిరుపతి నాయక్, బాలు నాయక్, మైపాల్ నాయక్, ధరావత్ రాజేందర్ నాయక్, బానోతు కిట్టు నాయక్, ధరావత్ దేవేందర్ నాయక్, ధరావత్ నవీన్ నాయక్, ధరావత్ సుమన్ నాయక్ పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లోకి ఫోర్టిఫైడ్ బియ్యం

తుర్కపల్లి ప్రభాతవార్త:



ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంతో పాటు ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలిపి ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తహసిల్దార్ దేశనాయక్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఆయన గ్రామస్తుల సమక్షంలో బియ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రేషన్ బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని తెలపడంతో ఆయన వెంటనే రేషన్ డీలర్‌ను పిలిపించి అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యంలో ఉన్నత ప్రమాణాల ద్వారా పరీక్షించబడిన, ఫోర్టిఫికేషన్ ద్వారా అవసరమైన సూక్ష్మ పోషకాల నమోదు కలిగిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి బియనయంలో బి12, పోలిక్ యాసిడ్, రక్తహీనత నివారణలో తోడ్పడుతుందని, మెరుగైన పోషణనిస్తుందని అన్నారు. ప్రజలు ఈ బియ్యాన్ని చూసి ప్లాస్టిక్ బియ్యం మాదిరిగా ఉన్నాయని అపోహ చెందకుండా దుష్ప్రచారాన్ని కూడా చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, రేషన్ డీలర్ నవీన్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో జిట్టా రామచంద్ర రెడ్డి వర్ధంతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిట్ట రామచంద్రారెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా గ్రామాల్లో ఊరేగింపు చేపట్టారు. ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం జిట్ట రామచంద్ర రెడ్డి స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిగుల లింగం మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతుల కొరకు కూలీల కొరకు ఎన్నో పోరాటాలు నిర్వహించిన వందలాది ఎకరాలు భూమి పంచిన చరిత్ర సిపిఐ పార్టీలకు ఉన్నదన్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్ మాట్లాడుతూ.. సూర్యచంద్రులు ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీ ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం నిర్వహిస్తున్నదని సిపిఐ పార్టీ జిట్ట రామచంద్ర రెడ్డి చేసిన సేవలు మరువలేనిదని అన్నారు. ఏఐటీసీ మండల కార్యదర్శి మూల పోశయ్య, సీనియర్ నాయకులు బాబు పేట వెంకటయ్య, గుర్రం రాములు, దేవి సత్తయ్య, ఒగ్గు కనకయ్య, దేవి రామచంద్ర, నర్సింగ్, లింగం, జమ్మని బాలయ్య, ఆదినారాయణ, గోని స్వామి తదితరులు పాల్గొన్నారు.




## యాదాద్రీశుని సేవలో రామానుజ జీయర్‌స్వామి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శ్రీమదష్టాక్షరీ పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్‌స్వామి వారి దర్శించుకున్నారు. దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థానం అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, గర్భాలయములో స్వయంభు నారసింహస్వామి దర్శనాన్ని కల్పించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం దేవాలయ ముఖ మండపంలో జీయర్ స్వామి భక్తులందరికి వారి అనుగ్రహ బాషణమును కృప చేసి తరింపజేశారు.

## అఖిల భారత యాదవ సభ క్యాలెండర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట నుండి అఖిల భారత యాదవ సభ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్ గురువారం మాజీమంత్రి సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి చేతులమీదుగా నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్, ఓయూ జేఏసీ నాయకుడు నక్క శ్రీశైలంయాదవ్, శ్రీకాంత్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని హుండీ ఆదాయం రూ.3,15,05,035

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో స్వామి వారి 28 రోజుల హుండీ ఆదాయాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి రామకృష్ణారావు ఆధ్వర్యంలో అధికారులు స్వామి వారి వ్రత మండపంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి 28 రోజుల హుండీ ఆదాయం రూ.3,15,05,035లు వచ్చాయని, వీటిలో మిశ్రమ బంగారం 100 గ్రాములు, మిశ్రమ వెండి 4.25కేజీల సమకూరిందని తెలియజేశారు. అదేవిధంగా విదేశీ రూపాయలు అయిన అమెరికా -2,006 డాలర్లు, యూఏఈ -110 థిరామ్స్,ఆస్ట్రేలియా -?355డాలర్స్, కెనడా -195, సింగపూర్ -30, ఇంగ్లాండ్ -155, సౌదీ అరేబియా -20, యూరోప్ -5, ఒమన్ -1600, మలేషియా -13,నేపాల్ -15, కత్తర్ -2,థాయిలాండ్ -240, న్యూజిల్యాండ్ -50, కువైట్ -4, ఆఫ్రికా -50, బంగ్లాదేశ్ -20, యుగాండా -2000, ఇండోనేషియా -11,000గా ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు వరం

**- తహసిల్దార్ జ్యోతి**

*మేళ్లచెరువు జనవరి 4 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లటూరు గ్రామంలో గురువారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో తహసిల్దార్ జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం మహిళలకు ఒక వరమని అన్నారు. ఆర్టీసి ఉచిత ప్రయాణాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరు గ్యారంటీ పథకాల గురించి దరఖాస్తులను నింపే విధానాన్ని గురించి వివరించారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర్పంచ్ కందుకూరు గురవయ్య, జిపి కార్యదర్శి కనిశెట్టి నాగేంద్రబాబు, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, ఎంపివో వీరయ్య, మండలవ్యవసాయ అధికారి




పెద్ది శ్రీనివాసగౌడ్, విద్యుత్ ఏఈ ఆర్.వెంకటేశ్వరరెడ్డి, మండల వైద్యాధికారి డా.వేణుగోపాల్, ఏపిఎం శ్రీనివాస్, ఈసి సందీప్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకన్న , అన్ని శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలంతా పాల్గొన్నారు.

## మేళ్లచెరువుకు వాడపల్లికు భక్తుల పాదయాత్ర

*మేళ్లచెరువు జనవరి 4 ప్రభాతవార్త*

ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంనుండి వాడపల్లిలో గల లక్ష్మినరసింహస్వామి, మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి దేవాలయాల దర్శనాల కోసం భారీసంఖ్యలో భక్తులు పాదయాత్ర, బస్సుయాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినరసింహస్వామి హోమములు, ప్రత్యేక అభిషేకములు, దైవనామస్మరణ భజనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వాడపల్లిలో మేళ్లచెరువు భక్తులందరికీ దాతలు ఇంటూరి హనిమిరెడ్డి లక్ష్మి దంపతులు ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏరాృటు చేశారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించి ఆశీర్వదించారు. శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో 19వభాగం తిరుప్పావైపాశురపఠనం, ప్రవచనములు,అభిషేకములు ఘనంగా నిర్వహించారు. కొంకపాక మృత్యుంజయశాస్త్రి, కొండూటి సిద్ధయ్య, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, యాత వాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ అభయహస్తం పథకాలు

*నేరేడుచర్లటౌన్ జనవరి 4 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ అభయహస్తం పథకం మంజూరు చేస్తుందని నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు. నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని 13వ వార్డులో ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తులు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులైన వారికి ఐదు గ్యారంటీలు ఖచ్చితంగా అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్స్ షేక్ బాషా, కుంకు సులోచన, రణపంగ నాగయ్య, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, సహకార సంఘం సభ్యులు తాళ్ల రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ కుంకు శ్రీను, తునికిపాటి మల్లచారి, బట్రోతు సతీష్, వార్డు ఆఫీసర్, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్యలో అక్షింతలకు అపూర్వ ఆదరణ

*నేరేడుచర్లటౌన్ జనవరి 4 ప్రభాతవార్త*



అయోధ్య రామమందిరంలో ఈనెల 22న బలరామ విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా కలశాలలో పంపించిన అక్షింతల పంపిణీకి నేరేడుచర్ల పట్టణం, మున్సిపాల్టీ లో అపూర్వ ఆదరణ లభిస్తుంది. మూడవరోజు గురువారం మున్సిపాల్టీపరిధిలోని వార్డుల్లో గ్రూపులుగా ఏర్పడి ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. అక్షింతలతోపాటు రామమందిరం చిత్రపటం వివరాలతో కూడిన కరపత్రాన్ని అందిస్తుండగా ప్రజలు భక్తి శ్రద్ధలతో స్వీకరిస్తున్నారు. వీధి వీధినా వాలంటీర్లు పండుగ వాతావరణంలో అక్షింతలను పంపిణీ చేస్తున్నారు. ఆయా వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి పంపిణీ చేస్తున్న అక్షింతల బృందానికి గృహస్తులు స్వాగతం పలుకుతున్నారు. అక్షింతల కార్యక్రమం పంపిణీలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, కొణతం కృష్ణారెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి,ఉప్పల పుల్లయ్య, రాచకొండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 4 ప్రభాతవార్త*

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 19, 22 వార్డులలో ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో పేర్కొన్న ఆరు గ్యారంటీలను అమలు చేయడమే ప్రధాన లక్ష్యమని అధికారులు దరఖాస్తులు తీసుకునే విషయంలో సంయమనంతో వ్యవహరించి అన్ని వర్గాలకు న్యాయంజరిగే విధంగా సహకరించాలన్నారు. రేషన్‌కార్డ్ లేకపోయినా అర్హులందరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు మున్సిపాల్టీలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగా లభిస్తాయన్నారు. ఈ దరఖాస్తులను వార్డులలో ఉచితంగా అందిస్తున్నారని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి.గౌస్‌బాబా, సమ్మెట సుబ్బరాజు, గోపి, విజయ, రామరాజు, మొయిన్, ఈశ్వర్, సురేష్, వీరయ్య, నయీం, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 4 ప్రభాతవార్త*

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖవారి ఆర్థిక సహకారంతో భవనమరియు ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమమండలిలో నమోదు చేసుకొని లేబర్‌కార్డు కలిగి ఉన్న మహిళలకు మూడు నెలలపాటు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు న్యాక్ ట్రైనర్ తాటికొండ కృష్ణవేణి గురువారం ప్రకటనలో తెలిపారు. 18నుండి 35ఏళ్లలోపు ఉన్న మహిళలు ఈ శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్, శిక్షణ పొందిన న్యాక్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజిలోఉన్న న్యాక్‌శిక్షణకేంద్రంను సంప్రదించడం కానీ, సెల్‌ః99084 09884 నెంబర్‌కు కాల్‌చేసి వివరాలు పొందవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలతో పేదలు అభివృద్ధి చెందాలి

**- ఎంపిడివో ఇసాక్ హుస్సేన్**

*మేళ్లచెరువు జనవరి 3 ప్రభాతవార్త*



మండలంలోని కప్పలకుంటతండలో గురువారం జరిగిన ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభసభలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో గ్రామంలోగల పేదప్రజలంతా అభివృద్ధి చెందాలని కోరారు. ఆరు గ్యారంటీల పథకాల గురించి దరఖాస్తులను నింపే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ వెంకటయ్య, సర్పంచ్ దారావత్ లక్ష్మి, జిపి కార్యదర్శి రామకృష్ణ, డిప్యూటి తహసిల్దార్ నాగేశ్వరరావు,పంచాయితీరాజ్ ఏఈ రంగరాజు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మంత్రిప్రగడ శశిధర్, ఏపివో శైలజ, ఈసి కృష్ణమోహన్, విద్యుత్ సబ్ ఇంజనీర్ నజీర్, సిహెచ్‌ఓ కృష్ణయ్య, వ్యవసాయ అధికారి వీరనాగరాజు, అన్నిశాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలంతా పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణీ

*మఠంపల్లి జనవరి 4 ప్రభాతవార్త*

ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణుడు మఠంపల్లి గ్రామానికి చెందిన తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆయన నివాసంలో గ్రామానికి చెందిన పలువురు వృద్ధులు, పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదలకు, వృద్ధులకు ఆర్థికంగా సహాయం చేస్తూఉంటారు. దీనిలో భాగంగా పలువురు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడంపట్ల పలువురు గ్రామస్థులు ఆయనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# చేనేత పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం చెయ్యొద్దు

**-చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు**

మోత్కూరు ప్రభాతవార్త:



గత ప్రభుత్వం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం, చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా, లాంటి పథకాలను ప్రవేశపెట్టిందని, కానీ చేనేత మిత్ర పథకం(నూలుపై 40 శాతం సబ్సిడీ) అమలులో, ప్రస్తుత ప్రభుత్వం తాత్సర్యం చేయడంతో పెరిగిన నూలు, రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుకు గురైతున్నారని, వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. నూలు రంగుల ధరలు పెరిగి, నేసిన బట్టలు అమ్మకాలు లేక, పూటగడవని పరిస్థితిలో జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవలసిన కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మూలిగేనక్కపై తాటిపండు పిడినట్లు, జీఎస్‌టీ పేరుతో, పన్నులు వేసి, చేనేత కార్మికులను అగం చేసిందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ ప్రారంభించి, 2023 ఆగస్టు వరకు అమలు చేసిందని, దానిలో కొన్ని మార్పులు చేసి, రెండు నెలలు నేరుగా కార్మికుల ఖాతాల్లో రూ.2వేలు, అనుబంధ కార్మికులకు రూ.500ల చొప్పున, సబ్సిడీ డబ్బులు జమ చేసిన ప్రభుత్వం ఎన్నికల కోడ్ పేరుతో నిలిపి వేసిందని తెలిపారు. సహకార సంఘాల, సహకారేతర, చేనేత కార్మికులకు నూలుపై ఇచ్చే సబ్సిడీ నిలిచిపోవడంతో, పెరిగిన నూలు, రంగుల ధరలతో, చేనేత కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రస్తుత ప్రభుత్వం వెంటనే చేనేత మిత్ర పథకం ద్వారా నూలుపై 40 శాతం సబ్సిడీ కార్మికుల ఖాతాల్లో జమ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గర్దాస్ నర్సింహ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు కేసుల వివరాలు అడిగిన తెలంగాణ ఉద్యమకారులు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ఉద్యమంలో కేసులు నమోదైన ఉద్యమకారులు గురువారం స్థానిక ఎస్సై విక్రం రెడ్డిని కలిసి తమకు సంబంధించిన కేసు వివరాలను అందించే విధంగా సహకరించాలని కోరారు. తమకు ప్రభుత్వం ప్రకటించిన అమలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డమోని చంద్రయాదవ్, కందడి సుధాకర్‌రెడ్డి, బైరు రామాంజనేయులుగౌడ్, సింగన బోయిన సత్యనారాయణ, చిలువేరు బాలనర్సింహా, చింతకింది కిరణ్, చింతల రామకృష్ణ, ముసునూరు యాదగిరి, బూడిద మారయ్య, చిలువేరు శేఖర్, సీత శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నాగారం రేణుక

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగారం రేణుకని నియమించి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి నియామక పత్రాన్ని, ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, డిసిసి అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా టీపీఆర్‌పిఏ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే చేతుల మీదుగా గురువారం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. టీపీఆర్‌పిఏ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు(రాష్ట్ర కమిటీ సభ్యులు) కడారు రమేష్ బాబు, బొమ్మకంటి బాలరాజు, కార్యవర్గ సభ్యులు కలెక్టర్‌కి ధన్యవాదాలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఏ.ఓ జగన్మోహన్ ప్రసాద్‌కి, ఏటీఓ మోహన్ కుమార్‌కి నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా డాక్టర్ లింగ అరుణ(సంఘం రాష్ట్ర సహాధ్యక్షురాలు)ని శాలువాతో సన్మానించారు. జిల్లా కార్యవర్గం దాసరి అంజయ్య, పోలి శంకర్ రెడ్డి, మాటూరి బాలేశ్వర్, బాల్ నరసయ్య, పోతుగంటి రాజయ్య, యాదగిరి, లక్ష్మీనారాయణ, బుగ్గయ్య, సుబ్రహ్మణ్య శర్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం జిట్ట బాలకృష్ణారెడ్డి జిట్టా రాధమ్మల ఫౌండేషన్ సహకారంతో సంక్రాంతి సంబరాల జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ హమీద్ పాష, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, దత్తాయిపల్లి ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, కాసాని వినోద్, వంకరి ప్రసాద్, వంకరి రమేష్, భాను ప్రసాద్ వెంకటేష్, మేకల ప్రవీణ్ యాదవ్, బోయిన క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జాలలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం జాల గ్రామంలో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అభయహస్తం దరఖాస్తులను సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అర్హు లందరికీ ఆరు గ్యారంటీలను అందించడానికి ప్రవేశ పెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అభయ హస్తం ఆరు గ్యారం టీలకు సంబం ధించిన ఆదఖాస్తులను ప్రతీ ఒక్కరూ సమర్పించి వారికి వర్తించే పథకాల లబ్దిని పొందాలని నార్కట్‌పల్లి మండల తహశిల్దార్ పద్మ అన్నారు. గురువరాం మండలంలోని పోతినేనిపల్లి గ్రామపంచాయితీలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఈ మోహన్, ఆరై తరుణ్, సర్పంచ్ లింగస్వామి, మండల స్థాయి అధికారులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పాదయాత్రతో మొక్కు తీర్చుకున్న ఓయు యువనాయకులు

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



నల్లగొండ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరే శంలు గెలుపొందిన సందర్భంగా ఉస్మానియా యునివర్సిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హైద్రాబాదు నుండి మండలంలోని చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాద్ర గురువారం గుండ్రాంపల్లికి మండలానికి చేరుకోగా నార్కట్‌పల్లి మండలం తొండల్‌వాయి గ్రామ యువనాయకులు బింగి మహేశ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదాసు నర్సింహ్మా తదితరులు వారికి ఘన స్వాగతం పలికి వారికి తోడుగా చెర్వుగట్టు వరకు పాదయాత్రలో పాల్గొన్నారు.

## రేణికుంటలో అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో గురువారం అయోధ్య శ్రీరామ స్పర్శ పవిత్ర అక్షింతల వితరణ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ నామ జపంతో భక్తులు కార్యక్రమం చేపట్టారు.

## గ్రామగ్రామంలో ప్రజాపాలన

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవారికి ప్రకటించిన గ్యారంటీలలో అర్హులైన వారికి లబ్ది చేకూరేలా చేపడుతున్న ప్రజాపాలన అభయహస్తం దరఖా స్తుల స్వీకరణ కార్యక్రమం మండ లంలోని ప్రతి గ్రామంలో చేపడుతున్నారు. కార్యక్ర మంలో భాగంగా మండలంలోని ఎనుగులదోరి గ్రామంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ , ఎంపిడిఓ, ఏఓ మరియు ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

వెంకటాపూర్, జనవరి 4, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను ములుగు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల రిజిష్టర్లను, విద్యార్థుల రిజిష్టర్లను పరిశీలించారు. ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, సెలవు పెట్టిన ఉపాధ్యాయులు, డిప్యూటేషన్ పై వచ్చిన ఉపాధ్యాయుల గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు పాఠశాలల్లోని తరగతి విద్యార్థులను పాఠాలను చదివించి, వారితో పాటు ఉపాధ్యాయులకు తగిన సలహాలు సూచనలు అందజేశారు. అలాగే విద్యార్థులకు కావాల్సిన మౌళిక వసతులు గురించి ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన మరుగు దొడ్ల సదుపాయం ఎలా ఉందని, వారికి



కావాల్సిన వసతులు కల్పించడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం రుచి కరంగా, శుచి కరంగా వండి వడ్డన చేయాలని, బ్రేక్ ఫాస్ట్ పెట్టడంలో నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. పాఠశాలలో స్వీపర్, స్కావెంజర్, అటెండర్ లేకపోవడంతో ఇబ్బంది అవు తుందని అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జడ్పీ సీఈఓతో మాట్లాడి పంపించేందుకు చర్యలు తీసుకుంటానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్



ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్, గుగులోతు రాందేవ్, సర్పంచ్ గట్టు కుమార స్వామి, ఉపాధ్యా యులు ఎండీ. సర్వర్ అహ్మద్, గాయత్రి, సుధాకర్, తన్వీర్, శ్రీను ఉన్నారు.

# ప్రజాపాలన ప్రతి పేదవాడికి న్యాయం జరగాలి

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, జనవరి 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రజా పాలనను ప్రజల వద్దకే తీసుకురావడం జరిగిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 21, 22 వార్డుల ప్రజా పాలన కార్యక్రమం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కమిషనర్ శేషాంజన్ స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై లబ్దిదారుల నుంచి దర ఖాస్తులను స్వీకరించారు. ఈ ఒదర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, ప్రధాన ప్రతిపక్షం తీరు ఎలా ఉందో మీరే చూస్తున్నా రన్నారు. ధనిక రాష్ట్రం అంటూ ప్రగల్భాలు పలుకుతూనే అప్పుల కుప్పగా మార్చారని ఆయన వాఖ్యానించారు. శ్వేత పత్రం విడుదల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితి ప్రజలకు తెలియజేశామని, గడిచిన 9న్నర ఏళ్లలో 7 లక్షల కోట్ల పైన అప్పులు చేశార న్నారు. పేదలకు అభయ హస్తం పథకాలు ఒక వరంలా మారాయని అన్నారు. ప్రజా పాలన కార్య క్రమంలో ప్రజలు కుటుంబ వివరాలు ఒకే దరఖాస్తులో నమోదు చేసి అంద జేయాలని కోరారు. మహా3లక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళలకు ప్రతి నెల రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ రూ.500లకు అందిస్తామని, రైతు నెల రూ.2500 ఆర్థిక సహాయం, గ్యాస్ రూ.500లకు అందిస్తామని, రైతు భరోసా పథకం ద్వారా రైతులు, కౌలు రైతులకు ఏటా ఎకరానికి రూ.15వేలు అందుతాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందు తుందని తెలంగాణ ఉద్యమంలో అమరులు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం యూనిట్ట ఉచిత విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరంకుశ పాలనకు నాంది పలికాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, 50



సంవత్సరాల కాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మంది పేదవారికి న్యాయం చేసిందని ఆయన తెలిపారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎక్కడ కూడా నిరుపేదలకు సంక్షేమ పథకాలు దరిచేరలేదని స్పష్టం చేశారు. నాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు, నిరుపేదలకు ప్రభుత్వ భూమిని అందించిన దాఖలాలే ఇప్పటికీ ఇంకా మన కళ్ల ముందే కనిపిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఆర్‌పి. జయంత్‌లాల్, కొలనుపాక భద్రయ్య బెజ్జంకి పూర్ణచారి, సానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకట్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్, వైఎస్ జగన్‌ను కలిసిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



ఇటవలి శస్త్ర చికిత్స అనంతరం గాంధీనగర్‌లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించడానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డిని , కేసీఆర్‌ను, కేటీఆర్‌ను నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య గారు కలుసుకుని కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబానికి ఎంపిటిసి పరామర్శ

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త



చెర్వుగట్టు గ్రామానికి చెందిన రేగట్టె రాజిరెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిటిసి మేకల రాజిరెడ్డి ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కమ్మంపాటి వెంకటయ్య, బాలెం భిక్షం, గాదరి రాంబాబు, మేకల కరుణాకర్ రెడ్డి, దొడ్డి నర్సింహ్మా, మల్గ శంకర్, రేగట్టె శంకర్ రెడ్డి, గుంటి నరేశ్ , శంకరాచారి తదితరులు ఉన్నారు.

# రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జనవరి 4ప్రభాతవార్త

మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన రేగట్టె రాజిరెడ్డి అకాల మరణం చెందడంతో మృతి పట్ల సంతాపం తెలిపారు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి. గురువారం స్థానిక సర్పంచ్ మల్ల బాలకృష్ణతో కలిసి ఆయన నివాసంలో రాజిరెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయ కులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

కట్టంగూర్, జనవరి 4, ప్రభాతవార్త



మండలకేంద్రానికి చెందిన సాందీపని విద్యాసంస్థల వ్యవహర్త, సీనియర్ జర్నలిస్టు పోగుల రాములుగౌడ్ కోడలు గాదగోని లావణ్య-యర్ర వెంకటేశంల వివాహ మహోతవానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎంపిపి జెల్లా ముత్తి లింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మాజీజడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్, మాజీ జడ్పీటిసి సుంకం బోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు విప్ జారీ చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ అర్బన్, జనవరి 04, ప్రభాతవార్త:

నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడిసైదిరెడ్డిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019 ప్రొవిజన్స్ ద్వారా రూల్ 8 ప్రకారం బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులందరికి విప్ జారీ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ విప్ నోటీసులను రాతపూర్వకంగా సభ్యులకు ప్రత్యేక్షంగా గాని, కుటుంబ సభ్యులకు గాని అందుబాటులో లేనట్లయితే ఇంటికి గాని ప్రదర్శిస్తూ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. విప్‌కు వ్యతిరేకంగా పని చేసినట్లయితే వారంలోపే జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ వారి సభ్యత్వంపై వేటు వేస్తారని దీంతో ఆ సభ్యులు వారి పదవులను కోల్పోవాల్సి వస్తుందని మున్సిపల్ చట్టం 2019 న్యాయస్థానం కూడా ఇదే అంశాన్ని పేర్కొందని కంచర్ల భూపాల్‌రెడ్డి హెచ్చరించారు. కావున సభ్యులందరూ విప్‌కు అనుగుణంగా ఓటు వేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌ని ఏర్పాటు చేయాలి

నూతన్‌కల్, జనవరి 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఇంటర్ విద్యను అభ్యసించడానికి చాలా దూర ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందనీ, ప్రవేట్ జూనియర్ కళాశాలలో అధిక ఫీజుల వలన పేద విద్యార్థులు విద్యకు దూరం కావడం జరుగుతుందనీ, పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. దానికి ఎమ్మెల్యే సామేల్ సానుకూలంగా స్పందించారు. ఈకార్యక్రమంలో బొల్కా సైదులు, వాసుదేవరెడ్డి, జటంగి గణేష్, మల్లయ్య, ఇరుగు కిరణ్, నెల్లుట్ల మహేష్, మోహన్ నాయక్, మరికంటి అశోక్, బంటు బద్రి, క్రాంతి, ప్రవీణ్, పాల్వాయి నాగరాజు, దిలీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ధరఖాస్తుల పరిశీలన

**చదువును ఇష్టంతో చదవాలి**
**మెరుగైన వైద్య సేవలందించాలి**
**కలెక్టర్ వెంకట్రావ్**



**ప్రభాతవార్త, సూర్యాపేట :** జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలనను గురువారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ తనిఖీ చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలోని ఖమ్మంపహాడ్ గ్రామంలో ప్రజాపాలన ధరఖాస్తులను ఆయన పరిశీలించారు. ధరఖాస్తులన్నీ జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. హెల్ప్‌డెస్క్‌ల వద్ద ధరఖాస్తుదారులు సందేహాలను నివృతి చేసుకోవాలన్నారు. అదే విధంగా సూర్యాపేటలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. గణిత తరగతిని పరిశీలించారు. గణిత శాస్త్రంలో కరణీయ, అకరణీయ సంఖ్యల విషయమై విద్యార్థులను అడగగా బోర్డుపై సంఖ్యలను రాసి చూపించడంతో విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. సహజ సంఖ్యల విషయమై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అకరణీయ సంఖ్యల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. చదువును ఇష్టంతో చదవాలన్నారు. సబ్జెక్టులలో అనుమానాలు ఉంటే ఉపాధ్యాయులను వెంటనే అడిగి తెలుసుకోవాలన్నారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు భోదించే పాఠాలను శ్రద్ధతో వినాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలన్నారు. అదే విధంగా సూర్యాపేట 12వ వార్డులో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, మందుల కొరత లేకుండా చూడాలన్నారు. ఓపి పెంచేందుకు కృషి చేయాలన్నారు. అక్కడున్న రోగులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాము, కుక్క కాటు మందులను కూడా వైద్యశాలలో సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యశాల సిబ్బంది హాజరు, రిజిస్టర్లను పరిశీలించారు. సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని ఆరా తీశారు. స్టాకు వివరాలను పరిశీలించారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలని, డాక్టర్ల కోసం పేషెంట్లు ఎదురుచూసేలా ఉండకూడదన్నారు. వైద్యులు, సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు చేశారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జనవరి 4 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్య లక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగాని ర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

**గుర్రంపోడ్, జనవరి 04, ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండలంలోని చేపూరు, తేనేపల్లి, పిట్టలగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కుందూరు జైవీర్‌రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహాలకు గురి కావద్దని అందరికి సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా అన్ని కులాల మతాల వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని అన్నారు. గురువారం మండలంలోని చేపూరు తేనేపల్లి,పిట్టలగూడెం గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంకి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీల హామీలను ఇచ్చినమాటను నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలవద్దకు పాలనా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులు మొట్టమొదటిసారి మండలానికి చేరిన సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు తంగెళ్ళ సర్వేయాదవ్, మాజీ ఎంపిపి చలమల మాధవి జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పిటిసి గాలి సరిత రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి మండల నాయకులు జలచిన



సత్తయ్య యాదవ్, కాటేపల్లి రాధాకృష్ణ, సర్పంచులు మారం కౌసల్య భాస్కర్‌రెడ్డి, గట్టుపల్లి నిర్మలమణిపాల్‌రెడ్డి, చల్లమల్ల రజిత ప్రతాప్‌రెడ్డి, విజయ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, యువజన అద్యక్షులు కమతం జగదీశ్వర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఒడ్డగోని యాదగిరి గౌడ్, బైరెడ్డి విజయకుమార్, లింగయ్య యాదవ్, వెంకటాపురం అచ్చాలు, వివిధశాఖల అధికారులు ప్రజాప్రతినిధులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే వేముల



**చిట్యాల రూరల్, జనవరి 04, ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చేయూతను అందిస్తుందని అభయహస్తం ఆరు గ్యారెంటీలకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారుల నుండి అభయహస్తం గ్యారెంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అమలు చేశామని, ఆరోగ్యశ్రీ రూ. 10లక్షల వరకు పెంచామని చెప్పారు. పేదలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టమన్నారు. ప్రస్తుతం ఫించను,రైతుబంధు, పథకం లబ్దిదారులు తిరిగి దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదన్నారు. ఈగ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటుకు కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాపయ్య, ఎంపిటిసి సభ్యురాలు దేశబోయినస్వరూపనర్సింహ్మా, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, తహశీల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు,పిహెచ్‌సివైద్యాధికారి డా. ఉబ్బు నర్సింహ, ఎస్‌ఐ రవి, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, సింగిల్‌విండో మాజీచైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, నాయకులు కొంపెల్లి వెంకట్‌రెడ్డి, అంతటి పారిజాత నర్సింహ, కాటం సత్తయ్య, గోలి గణేష్, అంశల సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మైనింగ్ పర్మిషన్‌ను తక్షణమే ఆపాలి

**కాచారం గుట్టపై కొంతమంది కన్ను**
**కోట్ల విలువైన తెల్లరాయి దోచుకోవడానికి కుట్ర**
**ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన గ్రామ యువకులు**



**దేవరకొండ,4జనవరి,ప్రభాతవార్త:** మండలంలోని కాచారం గ్రామంపై ఉన్న గుట్టపై అమాయక ప్రజలను అడ్డుపెట్టుకుని 25 ఏళ్ల క్రితమే మైనింగ్ పర్మిషన్ తీసుకుని ,అప్పటికే పూర్తయినప్పటికీ నిర్వాహకులు మళ్లి పర్మిషన్ కోసం మొదలు పెట్టడంతో గ్రామ ప్రజలందరూ ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నామని, వెంటనే మైనింగ్ పర్మిషన్ ఆపాలని గ్రామ యువకులంతా ఐక్యతతో గురువారం దేవరకొండ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్టకు ఊరు ఆనుకుని ఉండటంతో దుమ్ము,ధూళి, శబ్ద కాలుష్యంతోపాటు, పేల్చినప్పుడు రాళ్ల చిల్లడంతో చుట్టుపక్కల ఉన్న బోర్లు, వ్యవసాయ భూములు , బావులదగ్గర పశువులు, గుట్టపైకి మేతకోసం మేకలు ,గొర్రెలు వెళ్లినప్పుడు రాళ్లుపడి చనిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు.గుట్టపైన తెలంగాణ క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతివనం,స్మశానవాటిక, డంపింగ్ యార్డు, మంచినీటి బోర్లు ఉన్నందున గ్రామ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని , మైనింగ్ పర్మిషన్ ఆపాలని హెచ్చరించారు. ఇప్పటికే గతంలో గుట్టపైన పెద్ద పెద్ద క్వారీలు ఉన్నప్పటికీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేయడంతో గొర్రెలు, మేకలు కాసే కాపరులకు ప్రమాదం వాటిల్లుతుందని ,ఎన్నో ప్రమాదాలు వాటిల్లుతున్నాయని, ప్రమాదాలు జరిగాయని వారు మండిపడ్డారు. కోట్లు విలువ చేసే తెల్లరాయిని దోచుకోవడానికి కొంతమంది అక్రమార్కులు కాచారం గుట్టపై కన్నేసి మాయం చేయాలని చూస్తున్నారని,దీంతో గ్రామంలో అభం శుభం తెలియని కొన్ని కుటుంబాలకు కంఠశోష మిగులుతుందని ఆరోపించారు. అక్రమ మైనింగ్ పర్మిషన్ తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చినవారిలో కాచారం గ్రామ యువకులు, తదితరులు ఉన్నారు.